page 21_01 page 21.qxd 20-05-2026 PM 11:06 Page 1

కర్నూలు | నంద్యాల
వార్త
21 మే 2026 గురువారం పేజీలు 4

# వైభవంగా.. స్వర్ణరథోత్సవం



**శ్రీశైల ప్రాజెక్టు మే 20, ప్రభాతవార్త :** ఆరుద్రా నక్షత్రాన్ని పురస్కరించుకుని బుధవారం నాడు శ్రీస్వామిఅమ్మవార్లకు స్వర్ణరథోత్సవం నిర్వహించబడింది. కా గా ఆరుద్రోత్సవంలో భాగంగా వేకువజామున శ్రీస్వామివారికి మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, అన్నాభిషేకం, విశేషపూజలు నిర్వహించబడ్డాయి. అనంతరం స్వర్ణరథోత్సవం జరిపించబడింది. ఈస్వర్ణరథోత్సవంలో ముందుగా దేశం శాంతి సౌభాగ్యాలతో, సకాలంలో తగినంత వర్షాలు కురిసి దేశం పాడిపంటలతో తులతూగాలని, జనులందరికీ ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాల మరణాలు రాకుండా ఉండాలని, ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలంటూ ఆలయ అర్చకులు లోకకల్యాణానికాంక్షిస్తూ సంకల్పాన్ని పఠించారు. తరువాత రథారూఢులైన శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషపూజలు జరిపించబడ్డాయి. అనంతరం భక్తుల శివనామస్మరణతో వేదమంత్రాల నడుమ ఉదయం గం.7.30లకు ఈ స్వర్ణరథోత్సవం ప్రారంభమైంది. గంగాధర మండపం నుంచి నందిమండపం వరకు తిరిగి అక్కడి నుండి నంది మండపం వరకు ఈ రథోత్సవాన్ని జరిపించడం జరిగింది. సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా రథోత్సవంలో పలు కళా బృందాల కోలాటం, తప్పెట చిందులు, మొదలైన జానపద కళారూపాలు కూడా ఏర్పాటు చేయబడ్డాయి. అదేవిధంగా రథోత్సవంలో సంప్రదాయ నృత్యం, ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమములో కార్య నిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు దంపతులు, సహాయ కార్యనిర్వహణాధికారి యం. హరిదాసు, అర్చకస్వాములు, పలు విభాగాల అధికారులు, పర్యవేక్షకులు, తదితర సిబ్బంది పాల్గొన్నారు.



# అనుమానస్పద స్థితిలో..
# కార్మికుడు మృతి..!

- బాపురంలో అలుముకున్న విషాధ ఛాయలు
- మృతుని కుటుంబానికి న్యాయం చేయాలని అర్ధగేరి గ్రామస్తులు ఆలూరులో ధర్నా
- కార్మికుడు సురేష్ మృతికి ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు, కాంట్రాక్టర్ నిర్లక్ష్యమే కారణమంటున్న కుటుంబ సభ్యులు





**హాలహర్వి, మే 20, ప్రభాతవార్త:** మండల పరిధిలోని బాపురం గ్రామ పంప్‌హౌస్‌లో కుళాయిలకు నీరు సరఫరా చేసే కార్మికుడు సురేష్ అనుమానస్పద స్థితిలో మృతిచెందాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు... అర్ధగేరి గ్రామానికి చెందిన సురేష్(26) అనే యువకుడు గత ఎనిమిది సంవత్సరాలుగా బాపురం పంప్‌హౌస్‌లో నీటిని పంపింగ్ ేసే కార్మికుడిగా పని చేస్తున్నాడు. ఎప్పటిలాగే...

2లో



# పోలీసు స్టేషన్‌ను..
# ఆకస్మిక తనిఖీ

**: పోలీసు స్టేషన్ రికార్డులను పరిశీలించిన : జిల్లా ఎస్పీ**

**పెద్దకడబూరు మే 20 ప్రభాతవార్త :** పెద్దకడుబూరు పోలీసు స్టేషన్ ను జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ బుధవారం ఆకస్మిక తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు పెండింగ్ కేసులు వాటి స్థితిగతులు, నిందితుల అరెస్టు, కేసుల దర్యాప్తులు, వాటి పురోగతి పై కేసుల ఫైళ్ళను పరిశీలించారు ముఖ్యమైన కేసులు, పాత గ్రేవ్ కేసులను సమీక్షించారు ఎక్కువగా విజిబుల్ పోలీసింగ్ చేయాలని, నేర నియంత్రణ కు నివారణ చర్యలు చేపట్టాలన్నారు ఎస్సై మారుతిని కోరారు బాధితులు పోలీసుస్టేషన్ ను ఆశ్రయించినప్పుడు నిర్లక్ష్యం చేయకుండా వారి సమస్యలకు పరిష్కారం చూపాలన్నారు మరి ముఖ్యంగా సైబర్ నేరాల పై, మహిళా చట్టాల పై మహిళలకు , నూతన చట్టాల పై ప్రజలకు అవగాహన చేయాలన్నారు మండల పరిధిలో ముచ్చిగిరి గ్రామంలో మహిళపై జరిగిన దాడి కేసు గురించి ఎస్ఐ మారుతి ఆరా తీశారు కోసిగి సిఐ మంజునాథ్ , మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు

# భూగర్భ జలాల పెంపుదలకు.. విస్తృత చర్యలు

**జలధార - జలహారతి కార్యక్రమంలో భాగంగా భూగర్భ జలాల పెంపుదలకు విస్తృత చర్యలు తీసుకుంటున్నామని కర్నూలు జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి పేర్కొన్నారు.మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణ సమీపంలో జలధార-జలహారతి 100 రోజుల కార్యక్రమంలో భాగంగా నాగులవంకలో చేపట్టిన పూడికతీత పనులను కలెక్టర్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..**



**వెల్దుర్తి , మే 20, ప్రభాతవార్త :** ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా జలధార జలహారతి కార్యక్రమం కింద 100 రోజుల యాక్షన్ ప్లాన్ ప్రారంభించడం జరిగిందన్నారు. భూగర్భ జలాలను పెంచాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేయడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా చెరువులని ఫీడ్ చేసే కాలువలు, వంకలు, వాగులు, బుష్ క్లియరెన్స్ లాంటివి క్లియర్ చేయడం జరుగుతుందన్నారు. వెల్దుర్తి ఫీల్డ్స్ నుంచి వచ్చే క్యాచ్‌మెంట్ నీరు నాగులవంకలో చేరి, అక్కడి నుంచి నార్లపురం వద్ద పెద్ద వాగు ద్వారా హంద్రీలోకి ప్రవహిస్తుందని తెలిపారు. వెల్దుర్తి గ్రామంలో 350 వర్క్స్ గుర్తించడం జరిగిందని, అందులో 154 శాంక్షన్ చేశామని, ఇప్పటికీ 62 గ్రౌండింగ్ చేయడం జరిగిందన్నారు. అందులో భాగంగానే ఇక్కడ ఐదు లక్షల వర్త్ తో లేబర్ కాంపోనెంట్‌తో 120 మంది మనుషులు 3 రోజుల నుంచి వర్క్ చేస్తున్నారన్నారు. వెల్దుర్తి గ్రామంలో 5.2 మీటర్ల లోతులో నీరు ఉందని, దాన్ని 3 మీటర్లకి తీసుకుని రావాలన్నారు. ఇక్కడ పనులు పూర్తై వర్షాలు పడిన తర్వాత వర్షం నీరంతా కూడా ఇక్కడ చేరి భూగర్భ జలాలు పెరిగే అవకాశం ఉంటుందన్నారు. అన్ని మండలాల్లో కలిపి 5500 పనులను గుర్తించడం జరిగిందన్నారు. 5500 పనులలో ఇప్పటికే 3500 పనులకు శాంక్షన్ ఇవ్వడం జరిగిందన్నారు. అందులో 1600 నుండి 1700 వరకు పనులను ప్రారంభించడం జరిగిందన్నారు. 40 ఏళ్ల నుండి పులికుంట ట్యాంక్ నిండలేదని చెప్తున్నారని, కాబట్టి ముందు ఆ ట్యాంక్ దగ్గర పనులు చేసి చెరువు నిండే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఎక్కడైతే ఉపాధి హామీ శ్రామికులతో పని చేయించలేమో, అక్కడ ఎక్స్‌కవేటర్స్, జెసిబిలు పెట్టించి పనులు చేయిస్తున్నామన్నారు. వర్షాలు తక్కువగా పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ వారు నిర్ధారించారు కాబట్టి, ప్రీమాన్సూన్ డ్రై సోయింగ్ పద్ధతి ద్వారా సాగు చేయాలని కలెక్టర్ రైతులకు సూచించారు. ఆ పద్ధతి ద్వారా భూమి తాలూకా సారం పెరుగుతుందన్నారు. ఈ పంటను రైతులు అమ్ముకుంటే ఎండాకాలం పంట లేకపోయినా 30 వేల రూపాయల వరకు మిగులుతుంద న్నారు. అదే విధంగా పాడి పశువులను కూడా పెంచుకోవాలని కలెక్టర్ రైతులకు సూచించారు. ఎండకి భూమి ఎక్స్పోజ్ అయినప్పుడు 50 డిగ్రీలు టెంపరేచర్ ఉంటుందని, ప్రీమాన్సూన్ డ్రై సోయింగ్ పంటలో టెంపరేచర్ చూస్తే 30 డిగ్రీలు ఉంటుందన్నారు. ఆడపిల్లలకు చిన్న వయసులో పెళ్లి చేయకుండా తప్పనిసరిగా చదివించాల న్నారు. అమ్మాయిలు చదువుకుని తమ కాళ్లపై నిలబడేలా ప్రోత్సహించాలన్నారు. వారు మంచి...

• వివరాలు 2లో

# రైళ్లలో..
# వరుస దొంగతనాలు..!

**: రైల్వే జూనియర్ ఇంజనీర్ అరెస్టు**
**: 20 తులాల బంగారం, నగదు, మొబైళ్లు స్వాధీనం**



**కర్నూలు, మే 20, ప్రభాతవార్త :** పలు రైళ్లలో వరుస దొంగతనాలకు పాల్పడిన అనంతపురం జిల్లా యాడికి మండలానికి చెందిన పీ. బాలరాజును రైల్వే పోలీసులు అరెస్టు చేశారు. గత కొన్ని రోజులుగా రైళ్లలో దొంగతనాలు జరుగుతున్నట్లు ఫిర్యాదులు అందడంతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తు చేపట్టినట్లు గుంతకల్లు రైల్వే డీఎస్పీ శ్రీనివాసచారి మీడియా సమావేశంలో తెలిపారు. సీసీ కెమెరాల ఫుటేజీల ఆధారంగా నిందితుడిని గుర్తించి అదుపులోకి తీసుకున్నట్లు వెల్లడించారు. నిందితుడు రైల్వే శాఖలో జూనియర్ ఇంజనీర్‌గా విధులు నిర్వహిస్తూ దొంగతనాలకు పాల్పడటం గమనార్హమన్నారు. రైళ్లలో నిద్రిస్తున్న ప్రయాణికుల బ్యాగులను అపహరించి, అందులోని బంగారు ఆభరణాలు, నగదు, విలువైన వస్తువులను తీసుకుని మిగిలిన వస్తువులను తగలబెట్టేవాడని డీఎస్పీ తెలిపారు. నిందితుడి నుంచి 20 తులాల బంగారు ఆభరణాలు, రూ.20 వేల నగదు, 13 మొబైల్ ఫోన్లు, 6 ట్యాబ్‌లను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను పోలీసులు వెల్లడించారు.

# పట్టణంలో సమస్యలు రాకూడదు : ఎమ్మెల్యే కోట్ల



**: అధికారులకు హెచ్చరించిన ఎమ్మెల్యే కోట్ల**

**డోన్ మే 20 ప్రభాతవార్త :** పట్టణంలో నెలకొన్న సమస్యలను వెనువెంటనే పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ గౌడ్ డి ఈ ఏ ఈ ఆదేశించారు బుధవారం పట్టణంలోని 15 వ వార్డు లో పర్యటించి వార్డులో సమస్యలు వార్డులో ఉన్న ప్రజలను అడిగి తెలుసుకున్నారు ప్రజా సమస్యలను పరిష్కరించడం కొరకే ప్రతి వార్డులలో పర్యటించడం జరుగుతుందని ఎమ్మెల్యే కోట్ల జై సూర్య ప్రకాష్ రెడ్డి ప్రజలకు తెలిపారు స్థానిక ప్రజలతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు వార్డులలో కాలువలు శుభ్రత డ్రైనేజ్ వ్యవస్థ నిరువుదలపై ప్రత్య శ్రద్ధ తీసుకోవాలని అధికారులకు పాటించారు దెబ్బతిన్న రోడ్లను మరమ్మతులు చేసి ప్రజలకు ఇబ్బందుల కలగకుండా చర్యలు చేపట్టాలని సూచించారు ప్రజా సమస్యల పరిష్కారంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా పనులు వేగంగా పూర్తి చేయాలని సంబంధిత శాఖ అధికారులకు హెచ్చరించారు అదేవిధంగా ప్రజల నుండి అధిక సంఖ్యలో ఫిర్యాదులు అందుతున్న నేపథ్యంలో తొమ్మిదో వార్డు పదో వార్డు సచివాలయంలో సిబ్బంది పనితీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసి అధికారులపై మండిపడ్డారు టిడిపి పట్టణ అధ్యక్షులు రాఘవేంద్ర గౌడ్ జిల్లా ఉపాధ్యక్షులు సలేంద్ర శ్రీనివాస్ యాదవ్ మాజీ ఎంపీపీ శేషు పని గౌడ్ బీసీ నాయకుడు శీలం భాస్కర్ నాయుడు సింగిల్ విండో ప్రెసిడెంట్ శ్రీరాములు వడ్డే వీరంజి తదితరులు పాల్గొన్నారు

# రైతు ఉత్పత్తిదారుల సంఘాల బలోపేతం కోసం ఏస్ అగ్రి బిజినెస్

**: మంత్రి టీజీ భరత్ సమక్షంలో ఒప్పందం కుదుర్చుకున్న సంస్థ ప్రతినిదులు**



**కర్నూలు హాస్పిటల్ మే 20 ప్రభాతవార్త :** ఆంధ్ర ప్రదేశ్ ఫుడ్ ప్రాసెసింగ్ సంస్థ, రాష్ట్రంలోని రైతు ఉత్పత్తి ధారుల సంఘాల బలోపేతం మరియు మార్కెటింగ్ నెటవర్క్ పై న్యూఢిల్లీలోని నోయిడాకు చెందిన ఏస్ అగ్రి బిజినెస్ ప్రవేట్ సంస్థతో రాష్ట్ర పరిశ్రమలు మరియు వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ గుప్తా సమక్షంలో ఒప్పందం జరిగింది. ఈ ఒప్పందం ద్వారా రాష్ట్రంలోని రైతు ఉత్పత్తి దారుల సంఘాలను సంఘటితం చేసి వారికి జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయిలో మార్కెటింగ్ సదుపాయం, ఆహార శుద్ధి యూనిట్స్ ఏర్పాటు, విలువ ఆధారిత వ్యవసాయ ఉత్పాతులను ప్రోత్సహించడం, రైతులకు శిక్షణ కార్యక్రమాలు కల్పించడం జరుగుతుందని మంత్రి టీజీ భరత్ చెప్పారు. ఈ సంస్థ అధిక విలువ ఆధారిత పంటలు అయిన కోకో, కాఫీ, కొబ్బరి, మిరప (ఎండు) పసుపు మరియు మిరియాలు మొదలగు వాటిపై రైతు ఉత్పత్తి దారుల సంఘాల ద్వారా ప్రతేక్యమైన మార్కెటింగ్ నెట్ వర్క్ కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సెక్రటరీ (ఫుడ్ ప్రాసెసింగ్) చిరంజీవ్ చౌదరి, ఇండస్ట్రీస్ మరియు కామర్స్ శాఖ సెక్రటరీ డా. యువరాజ్, ఫుడ్ ప్రాసెసింగ్ సంస్థ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డా. శేఖర్ బాబు గెడ్డం, ఏపీఐఐసీ ఎం.డి దినేష్ కుమార్, ఏస్ అగ్రి బిజినెస్ ప్రవేట్ సంస్థ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ త్రివేణి సతి పాల్గొన్నారు.

# ఎమ్మిగనూరు మెడికల్ షాపుల బంద్..

**రోడ్లపైకి వచ్చిన కెమిస్టులు..!**




**ఎమ్మిగనూరు క్రైం, మే 20 ప్రభాతవార్త :** ఆన్ లైన్ ద్వారా మందులను విక్రయించరాదని అఖిలభారత కెమిస్టుల సమాఖ్య పిలుపుమేరకు ఎమ్మిగనూరు పట్టణంలో మెడికల్ షాపులు బంద్ చేసి మెడికల్ షాప్ యజమానులు నిరసన తెలిపారు. దేశ వ్యాప్త సమ్మెలో భాగంగా ఎమ్మిగనూరులో మెడికల్ షాపులన్నీ ఒకరోజు బంద్ చేశామని నాయకులు తెలిపారు. ఎమ్మిగనూరు కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పి. శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో మెడికల్ షాప్స్ బంద్ ను నిర్వహించడం జరిగింది. అనంతరం మెడికల్ షాప్ యజమానులు ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆన్ లైన్ విధానంలో మందులు సప్లై చేయడం వల్ల మెడికల్ షాపు యజమానులకు తీవ్ర నష్టం కలుగుతుందన్నారు. దేశవ్యాప్తంగా మెడికల్ షాప్ లని నమ్ముకుని కోట్ల సంఖ్యలో ఉన్నారని వారంతా జీవనోపాధి కోల్పోయే అవకాశం ఉందన్నారు. ఆన్ లైన్ విధానంలో నకిలీ మందులు సైతం విక్రయిస్తున్నారని దీనితో పాటు యువత డ్రగ్స్ కు అలవాటు పడే అవకాశం ఎక్కువగా ఉందన్నారు. వెంటనే సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమం ఉదృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో యు. కృష్ణయ్య సెక్రటరీ , బి. నాగరాజు ట్రెజెరర్ , ఖాసీంవలి, పకీర్ సాహెబ్, డి సి. కొండయ్య ఈ సి మెంబెర్స్ మరియు కెమిస్ట్ లు అందరు పాల్గొన్నారు.

# మహిళల భద్రత.. మనందరి బాధ్యత : ఎస్పీ విక్రాంత్ పాటిల్

**: చట్టాల పై అవగాహన పెరిగితేనే నేరాలు తగ్గుతాయి : డిఎస్పీ భార్గవి**




**ఎమ్మిగనూరు క్రైం, మే 20 ప్రభాతవార్త :** మహిళలపై జరుగుతున్న నేరాల నివారణ, మహిళల రక్షణ మరియు సైబర్ నేరాల పై అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో ఎమ్మిగనూరు పట్టణంలోని వెంకటాపురం కాలనీలో శ్రీ గుంటెప్ప స్వామి దేవాలయం దగ్గర బుధవారం "మీ రక్షణ మా బాధ్యత" పేరుతో ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని కర్నూలు జిల్లా ఎస్పీ శ విక్రాంత్ పాటిల్ అధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సంధర్భంగా కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ... మహిళల రక్షణ కోసం పోలీసులు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటారన్నారు. సమస్యల విషయం లో సంకోచం లేకుండా పోలీసులను సంప్రదించాలని మహిళలకు పిలుపునిచ్చారు. చట్టాల పై అవగాహన పెరిగితే నేరాలు తగ్గుతాయన్నారు. మహిళల భద్రతకు చట్టాలు ఉన్నాయన్నారు. స్వాతంత్రం వచ్చినప్పటి నుండి చట్టాలు ఉన్నాయన్నారు. మహిళలకు ఓటు హక్కు, ఆస్తిలో సమాన భాగ హక్కులు ఇచ్చారన్నారు. పోక్సో చట్టం , బాల్య వివాహాల చట్టం, నిర్భయ చట్టాలు ఉన్నాయన్నారు. పని ప్రదేశంలో, సమాజంలో ఎమైనా మహిళల పై అఘాయిత్యాలు జరిగినప్పుడు పోలీసు స్టేషన్ కి వచ్చి ఫిర్యాదులు చేయాలన్నారు. ఎలాంటి భయాలు లేకుండా పోలీస్ స్టేషన్ కి వచ్చి ఫిర్యాదులు చేస్తనే చట్టాలుఉపయోగపడతాయన్నారు. మహిళల భద్రత మనందరి భాద్యత అన్నారు. మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టేందుకు జిల్లా పోలీసు శాఖ గట్టి చర్యలు చేపట్టిందన్నారు. పోలీసుస్టేషన్ కు రాకుండా మహిళల రక్షణ కవచం వంటి శక్తి యాప్ ఆధునిక సాంకేతిక సదుపాయాలను మహిళలు వినియోగించుకోవాలన్నారు. ఎమర్జెన్సీ పరిస్థితుల్లో ఈ యాప్ ద్వారా వెంటనే సహాయం పొందవచ్చని, మహిళల భద్రత కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందన్నారు. మహిళలు ఎటువంటి వేధింపులు ఎదుర్కొన్నా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, అత్యవసర సహాయం...

• వివరాలు 2లో

# మహిళల సంరక్షణ మా బాద్యత

**నంద్యాల, క్రైమ్,మే 20,ప్రభాతవార్త :** నేటి సమాజములో మహిళల రక్షణే ద్యేయంగా ప్రభుత్వం మరియు పోలీసు శాఖ ప్రత్యేక చర్యలు చేపడుతుందని నంద్యాల జిల్లా యస్‌పి సునీల్ షేరాన్ చెప్పారు. నంద్యాల జిల్లా పాణ్యం మండలంలోని అర్‌జియం ఇంజనీరింగు కాలేజిలో బుధ వారము మహిళ సంరక్షణ మా బాద్యత అనే అంశంపై నంద్యాల సబ్‌డివిజన్ అడిషనల్ ఎస్పి జావలి అల్ఫోన్స్ అద్వర్యంలో విద్యార్థినీలకు ప్రత్యేక అవగాహణ సదస్సు నిర్వహించారు ఈకార్యక్రమానిక యస్‌పి ముఖ్యఅతిధిగా హాజరు అయ్యారు. ఈసందర్బముగా యస్‌పి మాట్లాడుతూ లక్ష్యాన్ని ముందే నిర్దేశించు కోవాలని జీవితములో ఏదైన సాదించాలంటే ఈ



వయస్సులోనే బలమైన సంకల్పము ఉండలి అనుకుంటే సాదించలేనిది ఏదీ లేదు. కష్టపడి విజయం సాదించినప్పుడే అ విజయానికి విలువ ఉంటుంది అని స్ఫూర్థి నింపారు. విద్యార్థినీలు మరియు మహిళలు జనసంచారము లేని ప్రాంతాలకు ఒంటరిగా వెల్లకపోవడము మంచిది కాదని సూచించారు. అపద సమయంలో మీకు తోడుగా ఉండేందుకు మీ సెల్ పోన్‌ల్లో శక్తి యాప్‌ను అందరూ డౌన్‌లోడ్ చేసుకుని నిక్షప్తం చేసుకోవాలి ఏదైన సమస్య ఎదురైతే వెంటనే పోలీసు సహాయం కోసం 112 నెంబరు గాని కాల్ చేసి పోలీఉల సహాయం పొందవచ్చున్నారు.

# వెలుగోడు గండిపేటలో భారీ అగ్నిప్రమాదం

**వెలుగోడు,మే 20,ప్రభాతవార్త:** పట్టణంలోని గండిపేటలో (అయ్యపురెడ్డి నగర్) బుధవారం గ్యాస్ సిలిండర్ పేలి భారీ అగ్నిప్రమాదం సంభవించింది. భాధిత కుటుంబ సభ్యులైన మత్స్యకారులు పుల్లయ్య, ఆంజనేయులు ఉదయమే చేపల వేట కోసం రిజర్వాయర్ లోకి వెళ్ళారు. కాలనీలో ఒక్కసారిగా భారీ శబ్దంతో మంటలు ఎగిసి పడడంతో చుట్టుపక్కల వారు భయబ్రాంతులకు గురయ్యారు. స్తానికులు అగ్నిప్రమాద కార్యాలయానికి సమాచారం అంధించారు. అగ్నిమాపక సిబ్బంది ఫైర్ ఇంజన్‌తో సంఘటనా స్థలానికి చేరుకొని మంటలను ఆర్పివేశారు. అప్పటికే అగ్ని ప్రమాదానికి గురైన గృహం పూర్తిగా కాలి బూడిద అయింది. ఈ అగ్నిప్రమాద వలన సుమారు రూ.8.30 లక్షలు రూపాయల ఆస్తి నష్టం జరిగిందని భాధితులు పేర్కొన్నారు. అగ్ని ప్రమాదం జరగడానికి గలకారణాలు తెలియాల్సి ఉంది.



# ఎలక్ట్రిక్ బస్సులను ప్రభుత్వమే నిర్వహించాలి..!



**ఆళ్లగడ్డ, మే 20, ప్రభాతవార్త:** రవాణా వ్యవస్థను బలోపేతం చేయాలంటే ఎలక్ట్రిక్ బస్సులను ప్రభుత్వమే నేరుగా కొనుగోలు చేసి నిర్వహించాలని నేషనల్ మజ్దూర్ యూనిటి అసోసియేషన్ నాయకులు కోరారు. బుధవారం ఆళ్లగడ్డ డిపో గ్యారేజిలో నిర్వహించిన సమావేశం లో రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు యూనియన్ ఉపాధ్యక్షులు కోటేశ్వర్‌రావు ఆధ్వర్యంలో పలువురు నాయకులు, కార్మికులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోటేశ్వర్‌రావు మాట్లాడుతూ ప్రభుత్వ రవాణా రంగాన్ని ప్రైవేటీకరణ దిశగా నడపడం కార్మికుల భవిష్యత్తుకు ప్రజల ప్రయాణ సౌకర్యా లకు హానికరమని ఆందోళన వ్యక్తంచేశారు. ఎలక్ట్రిక్ బస్సుల కొనుగోలు నిర్వహణను ప్రైవేట్ సంస్థలకు అప్పగించడం వల్ల ప్రభుత్వ ఆదాయం తగ్గడంతో పాటు ఉద్యోగ భద్రత కూడ దెబ్బతింటుందన్నారు. ఎలక్ట్రిక్ బస్సులను పూర్తిగ ప్రభుత్వ ఆధ్వర్యంలోనే కొనుగోలుచేసి ఆపరేట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రవాణా శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులకు చెల్లించాల్సిన పెండింగ్ డీఏ బకాయిలు, లీవ్ పేమెంట్‌లను తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం ఇతర నాయకులు మాట్లాడుతూ కార్మికుల సమస్యలను పరిష్కరించక పోతే భవిష్యత్తులో ఆందోళన కార్యక్రమాలు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సభ్యులు డిపో సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డుకు అడ్డంగా వాహనాలు నిలిపితే చర్యలు..

**కోసిగి, మే 20, ప్రభాతవార్త :** వాహనాలను రోడ్డుకు అడ్డంగా నిలిపి రాకపోకలకు అంతరాయం కలిగిస్తే వాహనదారులపై సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకుంటామని ఎస్ఐ రమేష్‌రెడ్డి హెచ్చరించారు.. కోసిగిలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంకు వచ్చే వారు తమ వాహనాలను రోడ్డుకు అడ్డంగా నిలుతుండడంతో రాకపోకలకు అంతరాయం కలిగింది.. దీంతో బుధవారం ఎస్ఐ రమేష్‌రెడ్డి వాహనదారులను పిలిపించి అక్కడే వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు..రిజిస్ట్రేషన్ కోసం వచ్చిన వారు డాక్యుమెంట్‌రైటర్ అంగళ్ల ముందు వాహనాలను నిలుపుతుండడంతో పక్కనే ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోజులకు ఇబ్బందులు కలుగుతున్నాయని, దీంతో రోగులు పలు అవస్థలు పడుతున్నారని ఎస్ఐ రమేష్‌రెడ్డి తెలిపారు.. ఇందుకు సంబందించి వాహనదారులను పలు దస్తావేజ్‌లేఖరులను పిలిచి వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు.. వాహనాలను దారికి అడ్డంగా నిలిపితే సహించేది లేదని, వాహనదారులపై అలాగే సంబందింత లేఖరులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు..ఇదే దారిలో అంబులెన్సులు వెళ్లేందుకు వాహనాలు అడ్డంగా మారుతున్నాయని ఇకపై ఈ రోడ్డుపై వాహనాలను నిలుపరాదని హెచ్చరించారు..





**అక్రమ మద్యం పట్టివేత - వ్యక్తి అరెస్ట్ :-** మండల పరిధిలోని అర్లబండ గ్రామానికి చెందిన దేవారెడ్డి అనే వ్యక్తి అక్రమంగా కర్ణాటక మద్యం రవాణా చేస్తున్నాడనే సమాచారం మేరకు కోసిగి పోలీసులు ఎస్ఐ రమేష్‌రెడ్డి ఆధ్వర్యంలో అతనిపై దాడి చేసారు.. అతని వద్ద నున్న 9 మద్యం పెట్టెలను స్వాధీనం చేసుకుని అందులోని టెట్రా ప్యాకెట్లు 864 ఒరిజినల్ ఛాయిస్ కర్ణాటక మద్యంను పట్టుకునారు.. ఈ మేరకు మద్యం స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ రమేష్‌రెడ్డి తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య



**కొత్తపల్లి, మే 20, ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తుందని మండల ప్రత్యేక అధికారి చింతామణి అన్నారు. బుధవారం ఆమె మండల కేంద్రం కొత్తపల్లిలో తహశీల్దార్ ఉమారాణి, ఎంపీడీవో మేరితో కలిసి మండల విద్యాధికారి-2 ఇనాయతుల్లా ఆధ్వర్యంలో బిడి పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. అనంతరం ప్రత్యేక అధికారి చింతామణి మాట్లాడుతూ ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలల్లో ప్రైవేట్‌విద్యాసంస్థలకు ఏమాత్రం తీసిపోదని అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారన్నారు. ఇంగ్లీషు మీడియం బోధనతో పాటు డిజిటల్ విద్య, మధ్యాహ్నభోజన పథకం, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాం వంటి సదుపాయలు ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు అర్హతకలిగిన వారై విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నారన్నారు. మండల పరిధిలో అంగన్వాడిలో ఉన్న 280 మంది విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించడం జరిగిందన్నారు. బుధవారం 13 మంది విద్యార్థులను ప్రైవేట్ పాఠశాల విద్యార్థులను ప్రభుత్వ పాఠశాల్లో చేర్పించడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకటరమణ, వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వెదురు సాగుతో.. లాభాల పంట



**కొత్తపల్లి, మే 20, ప్రభాతవార్త:** వెదురు సాగు నేడు వ్యవసాయ రంగంలో ఒక లాభదాయక పంట అని వెదురు సాగుతో అధికలాబాలు పొందవచ్చని డిఆర్డీఏ వెలుగు ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీధర్‌రెడ్డి అన్నారు. ఆయన బుధవారం మండల కేంద్రం కొత్తపల్లి మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో ఏరియా కో ఆర్డినేటర్ పుల్లయ్య ఆధ్వర్యంలో వెదురు ఉపయోగంపై అవగాహన సదసు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వెదురు సాగు అనేది రైతులకు అదనపు జీవనోపాధిగా ఉంటుందన్నారు. కేవలం 36 సెంట్ల నుంచి ఒక ఎకరం వరకు వెదురు నాటుకోవచ్చని వెదురు సాగుకు ప్రభుత్వం సహాయ సహకారాలు అందిస్తాయన్నారు. వెదురు మొక్కలు నాటిన నాలుగు సంవత్సరాల నుండి 70 సంవత్సరాల వరక పంట దిగుబడి ఇస్తుందన్నారు. ఉపాధి హామి ద్వారా 37000 మరియు ఉద్యాన శాఖ ద్వారా 17000 వస్తుందన్నారు. కొత్తపల్లి మండలానికి 650 మంది రైతులను గుర్తించి వెదురుసాగుచేసుకునేలా ప్రోత్సహించి జీవనోపాధి కల్పించాలన్నారు. కార్యక్రమంలో డిస్ట్రిక్ ప్రాజెక్టు మేనేజర్లు సురేష్, రంగారావు, బోర్డు అఫ్ డైరెక్టర్ వెంకటరమణ, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులు ఎరువుల వాడకాలు తగ్గించాలి




**కొత్తపల్లి, మే 20, ప్రభాతవార్త:** రైతులు వ్యవసాయసాగులో యూరియా వాడకం తగ్గించాలని మండల వ్యవసాయ అధికారి అమిరున్నీసా బేగం రైతులకు సూచించారు. ఆమె బుధవారం మండల కేంద్రం కొత్తపల్లిలో రైతులకు యూరియా వినియోగంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు యూరియా వాడకం తగ్గించి నేల ఆరోగ్యాన్ని, ఆదాయాన్ని మెరుగుపరుచుకోవాలన్నారు. రైతులు సేంద్రియ వ్యవసాయం వైపు మొగ్గుచూపాలన్నారు. పంటమార్పిడి చేసి అవసరం మేరకు రసాయన ఎరువులు వాడాలన్నారు. రాయితీపై యంత్రపరికరాలు ఈనెల 26 వరకు పెంచడం జరిగిందన్నారు. అవసరమున్న రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి శ్రీనివాసులు, రైతుసేవా సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## కోతుల బావి స్థలంపై శుభవార్త..

: కోనేరు నాగేంద్ర ప్రసాద్



**ఎమ్మిగనూరు టౌన్,మే 20,ప్రభాతవార్త:** ఎమ్మిగనూరు పట్టణంలోని శ్రీ కోతుల బావి ఆంజనేయస్వామి స్థల వివాదానికి సంబంధించి హిందూ ప్రజలకు శుభవార్త అందిందని టీడీపీ మాజీ కౌన్సిలర్ కోనేరు నాగేంద్ర ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు ఆయన బుధవారం ప్రెస్ నోట్ విడుదల చేశారు.శ్రీ కోతుల బావి ఆంజనేయస్వామి స్థలానికి సంబంధించి తాను చేసిన ఫిర్యాదులపై మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి సమాచార హక్కు చట్టం ద్వారా సమాధానం ఇచ్చారని పేర్కొన్నారు. తన ఫిర్యాదు మేరకు జిల్లా సర్వేయర్‌తో స్థలాన్ని సర్వే చేయించగా, ఆ స్థలం ప్రభుత్వ భూమిగా తేలిందని వెల్లడించారు. దీనిపై చర్యగా సంబంధిత స్థలానికి సంబంధించిన రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ నెం. 7285/2017ను రద్దు చేయాలని జిల్లా రిజిస్ట్రార్‌కు మున్సిపల్ కమిషనర్ లేఖ ఆర్ ఓ సి 788807/2026పంపినట్లు సమాచారం అందిందన్నారు. పంపిన అధికారిక సమాచారంలో "శ్రీ కోతుల బావి ఆంజనేయస్వామి స్థలం" అని స్పష్టంగా పేర్కొనడం గమనార్హమన్నారు.అలాగే శ్రీ కోతుల బావి స్ట్రీట్ సర్వే మ్యాప్‌ను కూడా అధికారులు అందించారని, అందులో కోతుల బావికి తూర్పు, దక్షిణ దిశలలో ఉన్న రహదారులను గతం కంటే స్పష్టంగా చూపించారని తెలిపారు. ఆ రోడ్లపై డబ్బా అంగళ్ల నిర్మాణాలను మున్సిపల్ చట్టాలు, కోర్టులు సమర్థించవని కోనేరు నాగేంద్ర ప్రసాద్ పేర్కొన్నారు.శ్రీ కోతుల బావి స్థల పరిరక్షణ కోసం తాను చేపట్టిన పోరాటానికి ఇది కీలక ముందడుగుగా భావిస్తున్నామని, ఆలయ భూముల రక్షణ కోసం ఉద్యమం కొనసాగుతుందని తెలిపారు.

## రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గిద్దాం.. నేల ఆరోగ్యాన్ని కాపాడుదాం..!

– వ్యవసాయ అధికారి సుమతి



**రుద్రవరం, మే 20, ప్రభాతవార్త:** మండలంలోని రైతులందరు రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గించి నేల ఆరోగ్యాన్ని కాపాడాలని వ్యవసాయ అధికారి సుమతి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ అవరణలో ఎంపీడీవో భాగ్యలక్ష్మీ, డిప్యూటి తహశీల్దార్ చంద్రశేఖర్, మండలస్థాయి అధికారుల ఆధ్వర్యంలో నేల ఆరోగ్యాన్ని కాపాడుకుందాం అనే కార్యక్రమాన్ని ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రైతులు అధిక ఎరువులు వాడడంతో నేల ఆరోగ్యంతో పాటు ప్రజల ఆరోగ్యం దెబ్బతింటుందని భూమిలోని పోషకాల లభ్యత నానాటికి క్షీణించి భూమి నిస్సారం అవుతున్నందువల్ల రైతులు యూరియా డీఏపీ వాడకాలు అధిక మోతాదు మించి వాడరాదన్నారు. వీటికి ప్రత్యామ్నాయంగా పీఎండిఎస్ విత్తనాలు, నవధాన్యాలు, జీలుగ, జనుము తొలకరిలో వేసి భూమిలో కలియదున్ని భూసారాన్ని పెంపొందించుకోవాల్సిందిగా కోరారు. అత్యవసర పరిస్థితుల్లో నానో యూరియా, నానో డిఏపీ సేంద్రియ ఎరువులు మొక్క ఎదుగుదలకు దోహదపడతాయన్నారు. రైతులు తప్పనిసరిగా తమ పొలాల్లో భూసార పరీక్షలు చేసుకొని వాటి ఫలితాలకనుగుణంగా తగు మోతాదులో ఎరువులు వాడాలని రైతులకు తెలిపారు. అదేవిధంగా యంత్రపరికరాల కోసం ప్రభుత్వం ఈనెల 26 వరకు గడుదు పొడిగించిందని యంత్రపరికరాలు కావాల్సిన వారు రైతు సేవా కేంద్ర సిబ్బందిని సంప్రదించి తమ పేర్లు నమోదుచేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ మబ్బు బాలస్వామి, పీఆర్ఏఈ కమాల్‌సాహెబ్, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ సుబ్రమణ్యం, వ్యవసాయ విస్తరణాధికారి రాజు, ఎఫ్ఎస్‌వో రాణెమ్మ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వసిదా బేగం, ఏపీఎం వసంత కుమారి, డిప్యూటి ఎంపీడీవో ప్రసాద్‌రెడ్డి, వ్యవసాయ సిబ్బంది వాసవి, సాలోమన్ తదితరులు పాల్గొన్నారు.

## పశ్చిమాసియా యుద్ధాన్ని బూచిగా చూపి.. ధరలు పెంచి..ప్రజల నడ్డి విరుస్తున్న ప్రభుత్వాలు..!




**కర్నూలు విద్య, మే 20, ప్రభాతవార్త:** పశ్చిమాసియా యుద్ధాన్ని బూచిగా చూపి కేంద్ర ప్రభుత్వం వంటగ్యాస్ ధరలు పెంచి ప్రజల నడ్డి విరుస్తుందని బహుజన ముక్తి పార్టీ జిల్లా కన్వీనర్ దాసరి రామశేషయ్య, కో కన్వీనర్ ఎన్‌కె జయన్నలు పేర్కొన్నారు. వంటగ్యాస్ ధరలు తగ్గించాలని బహుజన ముక్తి పార్టీ జాతీయ కమిటీ పిలుపుమేరకు బుధవారం కర్నూలు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ప్రభుత్వం అనాలోచితంగా పెంచిన వంటగ్యాస్ ధరలను తగ్గించాలని పొయ్యి వెలిగించి నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కేవలం ఐదు నెలల కాలంలోనే కనివిని ఎరగని రీతిలో వంటగ్యాస్ గృహ మరియు వాణిజ్య అవసరాల వినియోగ ధరలను పెంచి సాధారణ ప్రజల గ్యాస్ వినియోగానికి దూరం చేసిందన్నారు. 2014లో వాణిజ్య అవసరాలకు ఉపయోగించే 19 కెజీల గ్యాస్ ధర రూ.1080లు ఉండగా 2026 మే నాటికి రూ.3071లు చేరిందన్నారు. దీనివల్ల చిరువ్యాపారులు తీవ్రంగా నష్టపోయేవిధంగా చేసిందన్నారు. ఒకవైపు గ్యాస్ కొరత లేదంటూ ధరలు పెంచి ప్రజలను దోచుకోవడం దేశ ద్రోహం ప్రజాద్రోహం కాదా. ఇప్పటికైన కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు దేశాన్ని దోచిపెట్టడం మాని మానవతా విలువలతో ప్రజలకుపయోగమైన పనులు చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు పి రంగస్వామి, సురేష్, దినకర్ తదితరులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వ్యక్తి గడ్డివాముకు నిప్పు

**కొలిమిగుండ్ల, మే 20. ప్రభాతవార్త:** మండలంలోని గోర్‌మాన్‌పల్లిలో బుధవారం రాత్రి 1.30 గంటల సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు గడ్డివామును కాల్చారని దీని విలువ సుమారు రూ.36 వేలు ఉంటుందని తెలిపారు. నోరులేని జీవాల గడ్డిని కాల్చిన వారిపై కఠినచర్యలు తీసుకోవాలని గోర్‌మాన్‌పల్లి గజ్జి పెద్దరాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసినట్లు కొలిమిగుండ్ల పోలీసులు తెలిపారు.

## నందవరం ఎస్ఐ వ్యవహార శైలిపై.. విచారణ జరపాలి..

: రాజీవ్ రెడ్డి



**ఎమ్మిగనూరు టౌన్, మే 20, ప్రభాతవార్త:** నందవరం మండలంలో విధులు నిర్వహిస్తున్న సబ్ ఇన్స్పెక్టర్ వ్యవహార శైలిపై పూర్తి స్థాయి విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ సమన్వయకర్త ఎర్రకోట రాజీవ్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన ఎమ్మిగనూరు నియోజకవర్గ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్‌ను బుధవారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాజీవ్ రెడ్డి మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పోలీసు వ్యవస్థను అడ్డుపెట్టుకుని నందవరం మండలంలో వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలపై ఉద్దేశపూర్వకంగా అక్రమ కేసులు నమోదు చేసి వేధింపులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించే వారిని లక్ష్యంగా చేసుకుని భయభ్రాంతులకు గురిచేసే విధంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు.ముఖ్యంగా నందవరం మండలం కనకవీడు గ్రామంలో ఇటీవల జరిగిన ఘటనలో అసలు తప్పు టిడిపి నాయకులదేనని, అయినప్పటికీ కావాలనే వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలపై కేసులు నమోదు చేసి కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారని తెలిపారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష నాయకులపై ఈ విధంగా పోలీసు ఒత్తిళ్లు తేవడం తగదన్నారు.అలాగే మండలంలోని ఏటిగడ్డ ప్రాంతాల నుంచి అక్రమంగా ఇసుక, మట్టి తరలింపులు యథేచ్ఛగా జరుగుతున్నప్పటికీ వాటిపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. వైఎస్ఆర్సీపీ నాయకులు పలుమార్లు ఫిర్యాదు చేసినా పోలీసులు స్పందించకపోవడం అనుమానాలకు తావిస్తోందన్నారు.మండలంలో బెల్ట్ షాపుల నిర్వహణ కూడా నిర్బంధం లేకుండా కొనసాగుతున్నప్పటికీ, సంబంధిత అధికారులు మరియు పోలీసులు తగిన తనిఖీలు నిర్వహించకుండా అలసత్వం ప్రదర్శిస్తున్నారని ఆరోపించారు. ప్రజా సమస్యలపై స్పందించాల్సిన పోలీసులు రాజకీయ ఒత్తిళ్లకు లోనై వ్యవహరిస్తున్నారని అన్నారు. నియోజకవర్గంలో వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలపై నమోదవుతున్న అక్రమ కేసులు, వేధింపులు, పోలీసు వ్యవస్థ దుర్వినియోగంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని రూరల్ సీఐని ఎర్రకోట రాజీవ్ రెడ్డి కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మేధావుల ఫోరం కార్యదర్శి కనకవీడు లక్ష్మీకాంత్ రెడ్డి, ఎమ్మిగనూరు మండల సీనియర్ నాయకులు, మండల కన్వీనర్ బి.ఆర్. బసిరెడ్డి, నియోజకవర్గ ప్రచార విభాగ అధ్యక్షుడు చాంద్ బాషా, చంద్రబాబు, పెద్ద ఈరన్న, గిడ్డయ్య, వీరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## అనుమానస్పద స్థితిలో.. కార్మికుడు మృతి..!

**(మొదటి పేజీ తరువాయి ) :** సురేష్ బుధవారం బాపురం పంప్‌హౌస్‌లో విధులకు వెళ్లాడు. అయితే పంప్‌హౌస్ ఫిల్టర్ బావిలో నీరు పంపింగ్ ఫుడ్‌వాలుకు చెత్త అడ్డు పడిందని, ఆ చెత్తను శుభ్రం చేసేందుకు ఫిల్టర్ రింగు బావిలో దిగాడు. ఎంతసేపటికీ సురేష్ రింగుబావిలో నుంచి బయటకు రాకపోవడంతో తోటి కార్మికులకు అనుమానం వచ్చింది. బావిలోకి తొంగి చూడడంతో సురేష్ కనిపించలేదు. ఏదో ప్రమాదం జరిగిందని భావించి తోటి కార్మికులు ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులకు, పోలీసులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. వెంటనే ఫైర్ ఇంజన్ అధిఆరులను రప్పించి గజ ఈతగాళ్ల రింగు బావిలో దిగి సురేష్ కోసం గాలించారు. రింగు బావిలో ఫుడ్‌వాల్ దగ్గర సురేష్ శవమై తేలాడు. వెంటనే మృతదేహాన్ని బయటకు తీసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. రింగుబావిలో విద్యుత్ కనెక్షన్ ఉండడం వల్ల సురేష్ విద్యుత్‌షాక్‌కు గురై మృతిచెందాడని పంప్‌హౌస్‌లో పనిచేసే కార్మికులు, కుటుంబ సభ్యులు తెలిపారు. ఆర్‌డబ్ల్యూఎస్ అధికారుల నిర్లక్ష్యం వల్ల తమ కుమారుడు విద్యుత్ షాక్‌కు గురై చనిపోయాడని మృతుని తల్లిదండ్రులు సావిత్రమ్మ, హనుమంతప్ప, భార్య గీతలు ఆరోపించారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని హాలహర్వి ఎస్ఐ ఈశ్వరరావు తెలిపారు. మృతుని కుటుంబానికి న్యాయం చేయాలని అర్థగేరి గ్రామస్తులు ఆలూరులో ధర్నా నిర్వహించారు.

## మహిళల భద్రత.. మనందరి బాధ్యత : ఎస్పీ విక్రాంత్ పాటిల్

**(మొదటి పేజీ తరువాయి ) :** కోసం డయల్ 112, 181, 1098, 1930 హెల్ప్‌లైన్ నంబర్లను వినియోగించాలన్నారు. మీ వివరాలు గోప్యంగా ఉంచబడతాయన్నారు.

**ఎమ్మిగనూరు డీఎస్పీ భార్గవి మాట్లాడుతూ...!** మహిళలు తమ హక్కుల పట్ల అవగాహన కలిగి ఉండాలని, ఆపద సమయంలో భయం వీడి పోలీసులను సంప్రదించాలని కోరారు. వేధింపులు జరిగినప్పుడు వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. సామాజికంగా మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ శాఖలన్నీ సమన్వయంతో పనిచేస్తున్నాయన్నారు. సైబర్ నేరాలు, ఈవ్ టీజింగ్ మరియు ఇతర భద్రతా చర్యలపై మహిళలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు చట్టాల పై అవగాహన కల్పించాలనే ఆలోచనతోనే ఈ కార్యక్రమం చేపట్టారన్నారు. ఎక్కడైనా బాల్యవివాహాలు జరిగినా, మహిళలకు సమస్యలున్నా పోలీసులకు సమాచారం అందించాలన్నారు. మహిళలు అత్యవసర సమయంలో శక్తి యాప్ వినియోగించాలన్నారు. సైబర్ నేరాల పై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మిగనూరు మున్సిపల్ కమిషనర్ కె. గంగి రెడ్డి, తహసీల్దార్ శ్రీ శ్రీనివాసులు, ఎమ్మిగనూరు రూరల్ సీఐ చిరంజీవి, బీజేపీ అసెంబ్లీ కోకన్వీనర్ నరసింహులు , టీడీపీ టౌన్ ప్రెసిడెంట్ మహేష్ ,ఎస్సైలు, గ్రామ మరియు వార్డు సచివాలయ మహిళా పోలీసులు, పొదుపు సంఘాల మహిళలు, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

## భూగర్భ జలాల పెంపుదలకు.. విస్తృత చర్యలు

**(మొదటి పేజీ తరువాయి ) :** స్థాయికి చేరుకుని కుటుంబాన్ని కూడా బాగా చూసుకుంటారన్నారు. కాబట్టి బాల్య వివాహాలకు దూరంగా ఉండి, ఆడపిల్లల విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఖిఅక్షరాంధ్రఖి కార్యక్రమం ఈ సంవత్సరం కూడా చేపడుతున్నామన్నారు. గత అక్షరాంధ్ర కార్యక్రమంలో 60 ఏళ్లు, 65 ఏళ్లు, 70 ఏళ్ళ ఉన్నవారు కూడా వచ్చి రాత్రి బడిలో చదువుకోవడం జరిగిందన్నారు. అక్షరాంధ్ర లో భాగంగా పెట్టిన పరీక్షల్లో 100 పాస్ అయ్యారన్నారు. ఈ సంవత్సరం కూడా 100 శాతం పాస్ అయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ ఏడాది 1,85,000 మంది పాస్ అయ్యే విధంగా లక్ష్యాలను నిర్దేశించుకోవడం జరిగిందన్నారు. గత సంవత్సరం 1,60,000 మంది పాస్ అయ్యారన్నారు. అక్షరాంధ్ర కార్యక్రమంను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ప్రజలను కోరారు. ఎండాకాలం కాబట్టి ఉపాధి హామీ శ్రామికులు ఉదయం 6 గంటలకు పనులకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, డ్వామా పిడి నరసింహ రెడ్డి, ఇరిగేషన్ ఎస్ఈ బాలచంద్రారెడ్డి, ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ సురేష్, డ్వామా ఏపిడి పద్మ, తహసిల్దార్ చంద్రశేఖర్ వర్మ, ఎంపీడీవో చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా టిడిపి నాయకులు సుబ్బరాయుడు, పత్తికొండ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఆలంకొండ నబిసాహెబ్, మాజీ ఎంపీపీ జ్ఞానేశ్వర్ గౌడ్, వెల్దుర్తి సొసైటీ అధ్యక్షులు బొమ్మన రమాకాంత్ రెడ్డి, ఏపీఓ లక్ష్మన్న ఈసీ పృథ్వీరాజ్ టి ఏ లు సీనియర్ మేట్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆన్‌లైన్ విక్రయాలను అరికట్టాలి :జయరామిరెడ్డి




**వెలుగోడు, మే 20, ప్రభాతవార్త :** వివిధ ఆన్‌లైన్ ద్వారా అక్రమ మందుల విక్రయాలను ప్రభుత్వం అరికట్టాలని వెలుగోడు కెమిస్ట్రీ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు జయరామిరెడ్డి అన్నారు. బుధవారం వెలుగోడు కెమిస్ట్రీ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అధ్వర్యంలో నిర్వహించి బంద్ సంపూర్ణమైంది. స్థానిక ప్రధాన సెంటర్‌ను నుంచి కెమిస్ట్రీ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ సభ్యులు ర్యాలీగా తహసీల్దారు కార్యాక్రమానికి చేరుకున్నారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని డిప్యూటీ తహసీల్దారు సత్యనారాయణరెడ్డి అందజేశారు. అ సందర్భంగా వారు మాట్లాడుతూ రోగుల ఆరోగ్య రక్షణ మా అసోసియేషన్ భాద్యత, లక్ష్యమన్నారు. ప్రభుత్వం అక్రమ ఫార్మసీలపై చర్యలు తీసుకోని నకిలీ మందుల విక్రయాలను వెంటనే అపడానికే మా పోరాటమన్నారు. అలాగే చిన్న మెడికల్ షాపుల యాజమాన్యలు రోడ్డున పడకుండా కాపాడాలన్నారు. మా అసోసియేషన్ చట్టబద్ధమైన మందుల విక్రయాలు చేయడమే లక్ష్యమన్నారు. ఆన్‌లైన్ మందుల విక్రయాలను నిలిపివేసి ప్రజల ప్రాణాలతో చెలగాటం అడుతున్న విక్రయాలపై ప్రభుత్వ నిలిపియేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు డాక్టర్ శంకర్‌రెడ్డి, కిరణ్ కుమార్, దయాకర్, జబీవుల్లా,కరిముల్లా, శ్రీను, హారూన్, ప్రసాద్, జగదీష్ గుప్తా, మోమిన్ అజరుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

## జీవితంలో బాల్యం ఎంతో గొప్పది..

: డాక్టర్. శంకర్ శర్మ..



**కర్నూలు సీటీ, మే 20, ప్రభాతవార్త :** కర్నూలులో పార్కులు, మైదానాలు అభివృద్ధి చెందడం ఎంతో సంతోషంగా ఉందని ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాలజీ వైద్యులు శంకర్ శర్మ తెలిపారు. కర్నూలు లో వేసవి శిక్షణ తరగతులు క్రీడా అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో 80 శిబిరాలు ఏర్పాటు చేశారు. కర్నూలు బుధవార పేటలోని పార్క్ ఆవరణలో శిక్షణ తీసుకుంటున్న విద్యార్థులకు డాక్టర్. శంకర్ శర్మ పౌష్టికాహారం అందజేశారు. ఈసందర్భంగా డాక్టర్. శంకర్ శర్మ బుధవార పేట లాంటి స్లం ఏరియాలో చక్కటి పార్క్ ఏర్పాటు చేశారని దీని వల్ల చిన్నారులు క్రీడల్లో రాణించేందుకు ఎంతగానో ఉపయోగపడుతుందని డాక్టర్. శంకర్ శర్మ తెలిపారు.కర్నూలులో క్రీడాకారులు అభివృద్ధి చెందేందుకు మంత్రి టీజీ. భరత్ తోపాటు క్రీడల అభివృద్ధి అధికారి భూపతి రావు ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. విద్యార్థులు మంచి ఆహారంతో పాటు పండ్లు, తీసుకుని ఆరోగ్యం కాపాడుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా క్రీడల అభివృద్ధి సంస్థ అధికారి భూపతి రావు, కోచ్ రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌టీపీఎస్‌పై అవగాహన సదస్సు



**వెలుగోడు, మే 20, ప్రభాతవార్త :** వెలుగోడు రేంజ్ పరిధిలో బుధవారం స్థానిక కార్యాలయంలో జాతీయ ట్రాన్సిట్ పాస్ వ్యవస్థపై స్థానిక సామిల్లు, డిపో యాజమానులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా టౌన్ ఫారెస్టర్ గోపి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అటవీ ఉత్పత్తుల రవాణా మరింత సులభతరంతో పాటు వేగవంతం చేసేందుకు సరికొత్త డిజిట్ వ్యవస్థను తీసుకోనవచ్చిందన్నారు. రవాణా సంబంధించిన అనుమతుల కోసం కార్యాలయ చుట్టూ తిరుకుంగా ఆన్‌లైన్ ద్వారానే తీసుకోవచ్చన్నారు. అలాగే ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, ట్రాన్సిట్ పర్మిట్ మరియు ఎన్‌ఓసీలు వెబ్ పోర్టల్ లేదా మొబైల్ యాప్ ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు మరియు దరఖాస్తు చేసుకోవచ్చాన్నారు. రవాణా అనుమతి ఔన్‌లైన్ చేసుకోని ఈ-పేమెంట్ ద్వారా చెల్లింపు జరుపుకోవచ్చన్నారు. ఒక్క జాతీయ ట్రాన్సిట్ పాస్ ద్వారా దేశవ్యాప్తంగా ప్రైవేట్ మరియు ప్రభుత్వ డిపోల నుండి అంతరాష్ట్ర మరియు రాష్ట్ర అంతర్గత రవాణాకు ఎటువంటి అలస్యం సరిహద్దులో నిరంతరాయ రవాణా సాగించవచ్చన్నారు. ఈ కొత్త ఎన్‌టీపీఎస్ ద్వారా సామిల్లు , డిపో యాజమానులకు ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసుకొని ఈ పేమెంట్ చెల్లిస్తే ఎలాంటి చెక్‌పోస్టు, సరిహద్దు నిరంతరం రవాణ చేసుకోవడంతో పాటు డబ్బును అదా చేసుకోవడం జరుగుతుందన్నారు.

# ఉపాధికూలీలకు పేస్‌యాప్ రద్దు చేయాలి

: పగిడ్యాల గ్రామ సచివాలయం -1,ముట్టడి : సమస్యలు పరిష్కారించాలనీ వ్యాకాస డిమాండ్



**పగిడ్యాల, మే 20, ప్రభాతవార్త :** వ్యవసాయ కార్మికసంఘం ఆధ్వర్యంలో బుధవారం ఉపాధికూలీకు పేస్ యాప్ రద్దుచేయాలనీ కోరుతూ పగిడ్యాల గ్రామ సచివాలయం-1, ముట్టడించారు. కేవిపిఎస్ జిల్లా నాయకురాలు ఉసేనమ్మ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వ్యవసాయ కార్మికసంఘం జిల్లా సహాయ కార్యదర్శి పి.పక్కీర్‌సాహెబ్ మాట్లాడుతూ ఉపాధిహామీ పనుల్లో కొత్తగా తీసుకుని వచ్చిన పేస్‌యాప్‌ను రద్దుచేయాలనీ ఉపాధిహామీ పథకంకు సంబంధించిన జీరామ్‌జీ చట్టాన్ని రద్దుచేయాలనీ ఉపాధికూలీల సమస్యలను పరిష్కరించాలన్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం తీసుకుని వచ్చిన ఉపాధిపనులు చేస్తున్న కూలీలకు ముఖగుర్తింపు హాజరు అమలుచేస్తున్న కారణంగా చాలా చోట్ల పనిప్రదేశాల్లో హాజరు నమోదు కాకపోవడంతో అత్యధిక మంది కూలీలు పని కోల్పోయి తిరిగి ఇంటికి వెళ్లాల్సిన పరిస్థితి నెల కొందన్నారు. కూలీలు చేసిన పనికి ఇచ్చే నామ మాత్రపు వేతనానికి రెండుపూటలా పనిచేయా లనీ షరతులు విధించడం దుర్మార్గమనీ మండి పడ్డారు. ఉపాధిహామీ పనుల్లో ఫేస్‌యాప్ హాజరు విధానం వల్ల కూలీలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నార న్నారు. సాంకేతిక సమస్యలు నెట్వర్క్ లోపాల కారణంగా హాజరుపడక కాలా మది వేతనం కోల్పోతు న్నారనీ కావున దీనిని రద్దు చేయాలనీ లేనిచో వ్యవసాయ కార్మికసంఘం ఆధ్వర్యంలో ఉపాధికూలీలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామనీ పక్కీర్‌సాహెబ్ హెచ్చరించారు. సమస్యలతోకూడిన వినతి పత్రాన్ని సచివాలయం -2, పంచాయతీ కార్యదర్శి సత్యమ్మకు అందజేశారు. స్వాములు, ప్రకాశం, దేవరాజు, మునిస్వామి, లక్ష్మన్న, కాంతమ్మ, నాగమ్మ, చెన్నమ్మ, రామేశ్వరమ్మ, పక్కీరమ్మ, రమణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## పగిడ్యాల చెంచుకాలనీ సందర్శించిన మండలస్థాయి అధికారులు

: సమస్యలు తమ దృష్టికి తెస్తే పరిష్కరించేందుకు కృషిచేస్తాం..



**పగిడ్యాల, మే 20, ప్రభాతవార్త :** జన్ జాతీయ గరిమ ఉత్సవ్ జన్‌భాగీదరి అభిమాన్ సబ్బెదూర్ సబ్బు పెవాలే గిరిజన సమూదాయాల సాధికారత గిరిజన వారసత్వ పరిపుష్టి గిరిజన హక్కుల పరిరక్షణ జన్‌సున్యాయ్ కార్యక్రమంలో బాగంగా ఈనెల 21నుండి 23వతేదీ వరకు దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు. జన్ జాతీయ గరిమ, ఉత్సవ్ 2026 ట్రాన్సెక్ట్ వాక్ జన్ సున్యాయ్ ప్రకటన దినోత్సవం కార్యక్రమంలో భాగంగా పగిడ్యాలలోని చెంచుకాలనీ మండల స్థాయి అధికారులు బుధవారం సందరి ్శంచారు. కాలనీలోని వీదులనుకలియ తిరుగుతూ పరిశీలించారు. ఈ సంర్భంగా తహశీల్దార్ శివరాముడు, మండల అభివృద్ధి అధికారి శ్రీమతి సుమిత్రమ్మ, డిప్యూటీ ఎంపిడిఓ అబ్బుర్ రహీం, ఎంఎస్‌జివో మన్సూర్‌భాష, ఏపిఒ మద్దిలేటి ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు. చెంచుకాలనీలో ర్యాలీ నిర్వహించి వీదులలో పర్యటించారు. కాలనీలో గ్రామసభ నిర్వహించారు. కొందరికి రేషన్‌కార్డులులేవనీ, పెన్షన్, చాలా కాలం క్రితం సిసిరోడ్డు వేశారనీ, అయితే శిథిలావస్థకు చేరుకుందికావున సిసిరోడ్డు వేయాలనీ కాలనీవాసులు కోరారు. ఏమైన సమస్యలు వుంటే తమ దృష్టికి తెస్తే పరిష్కరించేందుకు కృషిచేస్తామనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో విటిడిఏ అధ్యక్షులు సుంకన్న, కార్యదర్శి అరుణమ్మ, ఆరోగ్య సిబ్బంది, అగన్వాడీ టీచర్లు, చెంచుకాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## నీటి ముంపు భాధితులకు సిపిఐ మద్దతు



**నందికొట్కూరు, మే 20, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో సింహాభాగ మైన శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణంలో సర్వం కోల్పోయిన నీటి ముంపు భాధితులకు ఇచ్చిన హామీని నెరవేర్చక కేసులు పెట్టి కోర్టులకు కీడ్చడం అప్రజాస్వామికమని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.రమేష్‌బాబు అన్నారు. బుధవారం ఎన్జీవో భవనం వద్ద నీటి ముంపు భాధితులు 56 రోజులుగా చేస్తున్న రిలే నిరాహార దీక్షలకు సిపిఐ మద్దతు తెలిపింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ముంపు భాధితులు 56 రోజులు అయిన ప్రజా ప్రతినిధులు పట్టించుకోక పోవడం పై ఆయన మండిపడ్డారు. అస్తులన్ని కోల్పయి దీనావస్థలో ఉన్న ముంపు భాధితులను మానవత్వంతో ఆదుకోవాల్సింది పోయి మమ్ములను చిన్నచూపు చూస్తూ ప్రభుత్వ పాలకులు పట్టించుకోవడంలేదని ముంపు భాధితుల సంఘం నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమిలో ముగ్గురు అగ్రనాయకులు ఎన్నికల ముందు అధికారంలో వచ్చిన వెంటనే పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారని అధికారం చేపట్టి రెండు సంవత్సరాలు కావస్తున్న పట్టించుకోవడంలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం మొండి వైఖరి వీడాలని లేక పోతే ఆమరణ నిరాహార దీక్షలు చేపడుతామని వారు తెలిపారు. ముంపు భాధిత సంఘం నాయకులు జయన్న, నాగేంద్రుడు, కృష్ణమూర్తి, దర్గయ్య, శేనారెడ్డి, నారాయణ, మక్బుల్ జమ్మన్న పాల్గొన్నారు.

## ఉపాధి హామీ చట్టాన్ని ఎత్తివేసేందుకు బిజెపి కుట్ర



**నందికొట్కూరు, మే 20, ప్రభాతవార్త:** ఉపాది హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసి ఎత్తివేసేందుకు ఎన్డీయే(బిజెపి)ప్రభుత్వం కుట్రలు పన్నుతున్నదని వ్యవసాయ కారీ ్మక సంఘం జిల్లా అధ్యక్షులు ఎం.నాగేశ్వరరావు అన్నారు. బుధవారం మండల పరిధిలోని కొణిదేల గ్రామంలో వ్యవసాయ కార్మీక సంఘం నాయకులు ఉపాది పనులను పరిశీలించారు. ఉపాది కార్మికుల సమస్యల పరిష్కారం కోసం 16 మందితో కమిటీ ఏర్పాటు చేశారు. అనంతరం కొణిదేల గ్రామ సచివాలయం వద్ద ధర్నా చేసి పంచాయితీ కార్యదర్శి రవి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతు ఉపాది పనుల దగ్గర నీడరు, నీడ,వసతి, మజ్జిగ, ఓర్‌ఎస్ ప్యాకెట్లు, మెడికల్ కిట్లు లాంటి సదుపాయాలు వెంటనే కల్పించాలి, 30 రోజులు పని చేసిన కూలీలందరికిగడ్డపార గంపలు పనిముట్లు ఇవ్వాలని అలాగే 200 రోజులుపనిదినాలు కల్పించి కనీస వేతనం 600లు వేతనం ఇవ్వాలని, పెండింగ్ వేతనాలు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొంగర వెంకటేశ్వర్లు, లక్ష్మన్న, తారేసు, జి.రంగస్వామి, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## అధిక ఎరువులు వాడకం తగ్గించండి



**వెలుగోడు, మే 20, ప్రభాతవార్త :** రైతులు పంట పొలాలలకు తగిన మోతాదులో రసాయన ఎరువులు వాడకం తగ్గించాలని మంల వ్యసాయశాఖ అధికారి స్వాతి తెలిపారు. బుధవారం ఏవో రైతులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతు భూసార పరీక్షల అధారంగా రైతులు ఎరువులు వాడాలని రైతులకు సూచించారు. అధిక యూరియా డిఏపి వాడకం వలన నేల స్వభావం మారుతుందని దాని వలన మొక్కలకు అన్ని రకాల పోషకాలు అందవన్నారు. అలాగే పచ్చరోట్ట, పంటలు ఆయిన జీలిగలు, పిల్లి పెసర, జనుము మరియు పిఎండిఎస్‌కిట్స్ వాడకం వలన భూమిభూమి స్వభావం మారుతుందని రైతులకు తెలిపారు. రైతులు అడుగు మందులు తగ్గించి నానో యూరియా మరియు నానో డిఏపి వాడకం వలన రైతులు అధిక దిగుబడులు పొందవచ్చని తెలిపారు. వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## నాయకుల కోసం కాకుండా.. ప్రజల కొరకు రోడ్లు వేయాలి..!



**నందికొట్కూరు, మే 20, ప్రభాతవార్త:** ప్రభుత్వం గ్రామాలలో నాయకుల సంపాదన కోసం కాకుండా ప్రజలకు అవసరమైన చోట సీసీ రోడ్లు, డ్రైనేజీలు వేయాలని నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ తేనె నాగరాజు డిమాండ్ చేశారు. బుధవారం మండల అభివృద్ధి అధికారి సుబ్రమణ్యం శర్మను కలిసి నియోజకవర్గంలో ఏఏ గ్రామాలకు ఎన్‌ఆర్‌ఇజిఎస్ కింద రోడ్లు, డ్రైనేజీలు మంజూరు అయ్యాయి, ఎంత బడ్జెట్ కేటాయించారు, ఇంత వరకు వరకు వేసిన రోడ్ల వివరాలు ఇవ్వాలని, అలాగే పేదరికంలో ఉన్న కాలనీలలో రోడ్లు, డ్రైనేజీలు వేసి న్యాయం చేయాలని కోరుతు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులుమనోహార్, ఇంతియాజ్‌బాషా, మహబూబ్‌బాష, సికింధర్, మద్దిలేటి, మౌలాలి, షేక్షావలి పాల్గొన్నారు.

## అర్టిసి డిపోలోసమస్యలను తీర్చండి



**కోవెలకుంట్ల, మే 20, ప్రభాతవార్త :** కోవెలకుంట్ల అర్టిసి డిపోలో నెలకొన్న వివిద సమస్యలను పరిస్కరించాలని రాయలసీమ ఈడి రాఘవకుమారు కు ప్రజా సంఘాల నాయకులు కరేంభాష, సుదాకరు, బాలుయాదవ్, సుబ్బ రాయుడు తదితరు వినతి పత్రము అందించారు. ఈసందర్భముగా కరేంభాష మాట్లాడుతూ కోవెలకుంట్ల అర్టి బస్టాండులో వర్షాకాలంంటల వరద నీటిని బయలకు వెళ్లే విదముగా శాశ్వత పరిస్కారము చూపాలని బస్టాండు పరిదిలో పడమటి దిక్కు ఉన్నటు వంటి ఖాళీ స్థలంలో ప్రజలకు ఉపయోపడే కమ్యునిటీహాలు షాపింగ్ కాంప్లెక్సులు నిర్మించాలన్నారు. అలాగే బస్టాండు పరిదిలో సిసికెమెరాలు వీదిలైట్లు మరుగుదొడ్లు త్రాగునీరు ఇతర మౌళిక వసతులు కల్పించాలన్నారు శ్రీశక్తి పథకము ద్వారా మహిళలకు ఫ్రీ బస్సుల్లో మహిళలకు అర్టిసీ డ్రైవర్లు కండక్టర్లు సమన్వయంగా ఉండేలా వారికి సూచనలు ఇవ్వాలన్నారు, స్థానిక ఐటిఐ పూర్తి చేసి విద్యార్థులకు గ్యారేజీలో అప్రెంటిషన్‌అవకాశాలు కల్పించాలని డిపో నుండి వెళ్లే నంద్యాల, అళ్లగడ్డ, తాడిపత్రి జమ్మలమడుగు, కర్నూలు సర్వీసులు పెంచాలని పచ్చదనము పరిశుభ్రతలో బాంగా అర్టిసి డిపో పరదిలో చెట్లు వాటి పార్కు ఏర్పాటు చేయాలన్నారు. గతంలో ఉన్నటువంటి విజయవాడ, బెంగుళూరు,అనంతపురము బస్సులను పునరుద్దిరించాలని ఈడి దృష్టికి తీసుకునివెళ్లామని కరేంభాష చెప్పారు.

## మహిళలకు ప్రత్యేక యూరినల్స్ ఏర్పాటు చేయాలి



**నంద్యాల మున్సిపాల్టి, మే 20, ప్రభాతవార్త :** నంద్యాల పట్టణంలోని మున్సిపల్ పబ్లిక్ మూరినల్స్ దుస్థితి అద్వాన్నంగా తయారైంది స్వచ్ఛ బారత్ పథకము పేరు చెప్పుకుని లక్షల రూపాయలు ఖర్చు చేసినా హూత్రశాలు మాత్రము నరక కూపాలుగా మారాయి, నీల్లు రావు చీకటి పడితే లైట్లు లేవు శుబ్రత అసలే లేదు. దుర్వాసనతో దటగ్గరకు వెల్లులేని పరిస్థితి మున్సిపల్ కార్యాలయంలో నొలకొంది. మహిళలకు ప్రత్యేక యూరినల్స్ లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అర్టిసి బస్టాండు మార్కెట్ మున్సిపల్ హైస్కూలు సహ పట్టణంలో లతదితర ప్రాంతాల్లో యూరినల్స్ అద్వాన స్థితిలో ఉన్నాయినిర్వహణ కోసం ప్రతినెల లక్షల్లో బిల్లులు డ్రా చేస్తున్నారు కాని క్షేత్రస్థాయిలో పని శూన్యం ప్రజల అరోగాన్ని పనంగా పెట్టి సొమ్ము చేసుకుంటున్నారా? ఇది మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యానికి పరీకాష్ట నంద్యాల పట్టణంలో అనిక్న యూరినెల్స్ ను వెంటనే శుబ్రత చేసి నీటి వసతి లైటింగ్ సౌకర్యము కల్పించాలని ప్రజలు డిమాండు చేస్తున్నారు.

## తీవ్రమైన వడగాల్పులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**నంద్యాల, మే 20, ప్రభాతవార్తప్రతినిధి :** రానున్న ఏడు రోజుల పాటు తీవ్రమైన వడగాల్పులు ఉన్నాయి వాటిపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టరు రాజకుమారి సూచించారు. బుదవారము అమె కలెక్టరు చాంబరునుండి మాట్లాడుతూ రానునున్న ఏడు రోజుల పాటు జిల్లాలో తీద్రవమైన వడగాల్పులు అదిక ఉష్ణోగ్రత్తలు నమోదు అయ్యే అవకాశము ఉన్న నేపద్యములో ప్రజలు అప్రమత్తంగ ఉండాలని చెప్పారు. వాతావరణ శాఖ హెచ్చరికల మేరకు మద్య మరియు ఉత్తర కోస్తా అంద్రప్రదేశ్ జిల్లాల్లో ఈనెల 20 నుండి 26 వరకు తీవ్రమైన వేడి పరిస్థితులు నెలకొనే అవకాశము ఉందని తెలిపారు. ముఖ్యంగా వృద్దులు, చిన్నపిల్లలు గర్బిణీలుదీర్గకాలిక అనారోగ్య సమస్యలతో బాదపడతున్న వారు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. మద్యహ్నా వేళ్లల్లో ప్రజలు బయటకు రావ్దని సూచించారు. అవసరమైతే తప్ప ఉదయం 9గంటల లోపు లేదా సాయంత్రం5గంటల తరావ్త మాత్రమే బయట పనులు చూసుకోవాలని తెలిపారు. ద్రవ పదార్థాలు తప్పనిసరిగా తీసుకోవాలి. ఎండ తీవ్రత తగ్గకుండా తరచూ తాగునీరు మజ్జిగ నిమ్మరసము ఓఆర్‌ఓయస్ వంటి ద్రవ పదార్థలు తీసుకోవాలని కలెక్టరు సూచించారు. ఎండలో బయటకు వెల్లేటప్పుడు గొడుగు, టోపి, తలపాగ, పలుచటి పత్తి దుస్తులు వినియోగించాలని తెలిపారు. చిన్నపిల్లలను వాహనాల్లో ఒంటరిగా వదిలివేయకూడదని హెచ్చరించారు.

**కార్మికుల రక్షణ ప్రత్యేక చర్యలు :** పంచాయితీలు మున్సిపాల్టిలు ఉపాది పథకము మరియు ఇతర బహిరంగ పనుల్లో పని చేసేకార్మికుల కోసం ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను అదేశించారు. పనులను తెల్లవారుజామున లేదా సాయంత్రము వేళ్లల్లో నిర్వమించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టరు పేర్కొన్నారు కార్మికులకు తాగునీరు నీడ విశ్రాంతి సదుపాయాలు తప్పనిసరిగా కల్పించాలని సూచించారు. **ప్రజలకు విస్రృత అవగాహణకల్పించాలి :** వడగాల్పులలపై ప్రజల్లో అవగాహణ పెంచేందుకు వార్డు సచివాలయాలు గ్రామ సచివాలయాలు సోషల్ మీడిమా వట్సాప్ గ్రూపులు స్థానిక కేబుల్ నెట్‌వర్కులు ప్రజా ప్రకటనప వ్యవస్తలను వినియోగించాలని అదేశించారు. ఎల్రక్టానిక్ డిస్‌ప్లే బోర్డుల ద్వారా ఉష్ణోగ్రతహెచ్చరికల జాగ్రత్తల సూచికలు ప్రదర్శించాలని తెలిపారు. **తాగునీరు చలివేంద్రాల ఏర్పాటు :** బస్ స్టాండు మార్కెట్‌లుకూడళ్లు అసుపత్రులు పాఠశాలలు ప్రభుత్వ కార్యాలయాలు కార్మిక అడ్డాలు, వంటి రద్దీ ప్రాంతాల్లో తగిన తాగునీటి సదుపాయాలు కల్పించాలని అదేశించారు. అవసరమైన చోట చలివేంద్రాలు తాత్కాలిక నీటి కియోస్కులు ట్యాంకర్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. నీటి కొరత ఉన్న ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. **శీతలీకరణ కేంద్రాలు ఏర్పాటు చేయాలి :** మున్సిపల్ కార్యాలయాలుకమ్యునిటి హాళ్లు వార్డు సచివాలయాలు మరియు ఇతర ప్రభుత్వం భవనాల్లో తాత్కాలిక విశ్రాంతి కేంద్రాలు ఏర్పాటు చేయాలని అదేశించారు. బస్ స్టాప్‌లు ట్రాపిక్ జంక్షన్, మార్కెట్లు అన్న క్యాటీనుల వంటి ప్రజలు అదికముగా గుమిగూడే ప్రాంతాలో నీడ ఏర్పాటు చేయాలని సూచించారు. **బలహీనవర్గాలకు ప్రత్యేక రక్షణ :** వృద్దులు నిరాశ్రయులు వీదివ్యాపారులు పారిశుద్య కార్మికులు నిర్మాణ కార్మికులు వంటి బలహీన వర్గాలను గుర్తించి వారికి అవసరమైన సహాయం అందించాలని అధికారులకు సూచించారు. వరాడ్డ స్థాయి బృందాల ద్వారా ఓఆర్‌యస్ ప్యాకెట్లు ప్రధబమచికిత్స సామాగ్రి తాగునీరు అందుబాటులో ఉంచాలని తెలిపారు. **వడదెబ్బ లక్షణాలు కనిపిస్తే వెంటనే చికిత్స :** కతల నొప్పి అలసట వాంతులు అదిక దాహం స్పృహ తప్పడమువంటి వడదెబ్బలక్షణాలు కనిపించిన వెంటనే బాదితులనుసమీప ప్రభుత్వం అసుపత్రికి తరలించి వైద్య సహాయం అదించాలని సూచించారు. గ్రామ వార్డు సచివాలయ సిబ్బంది ప్రజలకు వడదెబ్బ నివారణ చర్యలపై అవగామయన కల్పించాలని తెలిపారు. **పారిశుద్య నీటి నాణ్యతపై ప్రత్యేకదృష్టి :** పట్టణ స్థానిక సంస్థలు పారిశుద్య ఘనవ్యర్థాలనిర్వహణ మరుగు కాలువల శుబ్రత పనులను నిరంతము పర్యవేక్షించాలని కలెక్టరు అదేశించారు నీటి సరఫరా వ్యవస్థలను తనికీ చేసి లీకేజిలు వెంటనే సరి చేయాలని క్లోరినేషన్ మరియు నీటి నాణ్యత పరీక్షలు క్రమం తప్పకుండా నిర్వహించాలని సూచించారు. **నియంత్రణ గదులు అప్రమత్తంగా ఉండాలి :** వేడి సంబందిత పిర్యాదుల తాగునీటి సమస్యలు అత్యవసర పరిస్థితుల పరిస్కారం కోసం నియంత్రణ గదులు 24గంటలు క్రియా శీలంగా ఉండాలని అదేశించారు. మున్సిపల్ కమీషనర్లు వైద్య అరోగ్య శాఖలతో రెవెన్యు అగ్నిమాపక శాఖలతో సమన్వయము చేసుకుని తక్షణ స్పందన చర్యలు చేపట్టాలని సూచించారు. **జంతవులు పక్షుల కోసం నీటి ఏర్పాట్లు:** వీది జంతువులు పక్షుల కోసం పార్కులు మార్కెట్లు బహిరంగ ప్రదేశాల్లో నీటి గిన్నెలు మట్టి కుండలు ఏర్పాటు చేసి వాటిని క్రమం తప్పకుండా నింపాలనిపట్టణ స్థానిక సంస్థలకు సూచించారు. ముందస్తు చర్యలతో ప్రాణ నష్టం నివారించాలి. అన్ని శాఖల అదికారులు సమన్వయముతో పని చేససి ఎండ తీవ్రత వల్ల ఎటువంటి ప్రాణ నష్టం జరుగకుండా ముందస్తు చర్యలు చేట్టాలని జిల్లా కలెక్టరు అదేశించారు.

## పోరాట నాయకుడి నుంచి డాక్టరేట్ వరకు..

- డాక్టర్ ఎన్.మాధవ్‌కు దేవనకొండ సీపీఐ పార్టీ నుంచి విప్లవ అభినందనలు



**దేవనకొండ, మే 20, ప్రభాతవార్త;** విద్యార్థి ఉద్యమాల నుంచి డాక్టరేట్ దాకా ఎదిగిన మిత్రుడు ఎన్.మాధవకృష్ణకు విప్లవ అభివందనాలు తెలియజేస్తున్నట్లు సీపీఐ మండల కార్యదర్శి ఎం.నరసారావు తెలిపారు. బుధవారం దేవనకొండలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేవనకొండ మండలకేంద్రానికి చెందిన ఎన్.మాధవ్ తన విద్యార్థి దశ నుంచి విద్యారంగ సమస్యలపై పోరాడుతూ మరోవైపు చదువు పట్ల అంకితభావం, నిరంతర కృషి, పట్టుదలతో డాక్టరేట్ పట్టా అందుకుని అందరికీ ఆదర్శంగా నిలిచారని గర్వించదగ్గ విషయమన్నారు. శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో రాజనీతి శాస్త్ర విభాగంలో ప్రొఫెసర్ బి.వి.మురళీధర్ పర్యవేక్షణలో ది ఫంక్షనింగ్ ఆఫ్ సెకండరీ స్కూల్స్ అండర్ జిల్లా పరిషత్ ఆఫ్ చిత్తూరు డిస్ట్రిక్ట్ ఇన్ ది స్టేట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అనే అంశంపై పరిశోధన పూర్తి చేసి డాక్టరేట్ పొందా డన్నారు. విద్యారంగంలోని ప్రభుత్వ పాఠశాలల పనితీరు, సమస్యలు, సవాళ్లు, అభివృద్ధి అవకాశాలపై చేసిన ఈ పరిశోధన ప్రాముఖ్యత సంతరించుకుందన్నారు. దేవనకొండలో ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘంలో మొట్టమొదటిసారి సభ్యత్వం పొంది ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శిగా, జిల్లా సమితి సభ్యులుగా, కర్నూలు నగర కార్యదర్శిగా, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యునిగా అత్యున్నత పదవులు పొంది విద్యార్థి ఉద్యమంలో చురుకైన పాత్ర పోషంచడం జరిగిందన్నారు. ఆయన సేవలు మరువ లేనివన్నారు. మాధవ్ భవిష్యత్‌లో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.

## డిపో గేటు గ్యారేజి అవరణంలో గేటుమీటింగ్



**కోవెలకుంట్ల, మే 20, ప్రభాతవార్త :** కోవెలకుంట్ల అర్టిసి డిపో అవరణములోని గేటు వద్ద నేషనల్ మజ్దూర్ యూనియన్ నాయకులు గేటు మీటింగ్ నిర్వహించారు ఈ మీటింగ్ మజ్దూర్ యూనియన్ నాయకులు శివరాం సారద్యంలో చేపట్టారు. ఎలక్ట్రిక్ బస్సులను ప్రభుత్వమే కొనుగోలు చేసి వాటి నిర్వహణ కొరకు ప్రభహుత్వంమే తగిన చక్యలు తీసుకోవాలనిశ్రీశక్తి పథకము వలన ప్రయాణాకులు రద్దీ ఎక్కువగా ఉన్నందున తగినన్ని బస్సులు కొనుగోలు చేసి మరియు సిబ్బంది కొరత లేకుండా చేయాలని పెండింగులో ఉన్నటువంటి డిఎలను ఎన్ కాప్మెంటును ఇవ్వాలని అలాగే ఐఆర్ కూడా ప్రభుత్వం ప్రకటించాలని ఇంకా అనేక అపరిష్కృతడిమాండ్ల పరిష్కారము కొరకు ఈ గెటు మీటింగ్ నిర్వహించడమైందని శిరాం చెప్పారు.

## తాగునీటి సమస్యపై సచివాలయాన్ని ముట్టడించిన తెర్నెకల్‌వాసులు

- సచివాలయానికి తాళం వేసి నిరసన



**దేవనకొండ, మే 20, ప్రభాతవార్త;** మండలంలోని తెర్నెకల్ గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించడంలో విఫలమయ్యారని బుధవారం సచివాలయానికి ఖాళీ బిందెలతో వెళ్లి తాళాలు వేసి తెర్నెకల్ ప్రజలు నిరసన తెలియజేశారు. సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో సచివాలయం ముందు నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సీపీఎం పార్టీ నాయకులు బజారి, మహబూబ్‌బాషా, కె.పి.రాముడులు మాట్లాడుతూ గ్రామంలోని కొండగిరి మాధవస్వామి గుడి దగ్గర నుంచి జమ్మన్‌కట్ట వరకు తేరుబజారు, రామం మాపేట, ఎరుకల వీధి, కొండపేట తీవ్రంగా నీటి ఎద్దడితో ప్రజలు అల్లాడిపోతున్నారన్నారు. అధికారులకు పలుమార్లు విన్నవించినా పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ఇప్పటికైనా అధికారులు నీటి సమస్యను పరిష్కరించాలని, లేనిపక్షంలో ఎంపీడీఓ కార్యాలయం ముందు ఆందోళన చేపడతామని హెచ్చరించారు. పార్టీ నాయకులు దొడ్డప్ప, సుధాకర్, రవీంద్ర, శివ, ఈశ్వరమ్మ, లింగమ్మ, శివలక్ష్మి, కౌలమ్మ, లక్ష్మీ, రబియా, సువర్ణ, బతుకమ్మ, శివమ్మ, హనుమంతమ్మ, వెంకటలక్ష్మి, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## ఫేస్ యాప్‌ను రద్దు చేయాలి

- వ్యవసాయ కార్మిక సంఘం నాయకుల డిమాండ్



**దేవనకొండ, మే 20, ప్రభాతవార్త;** ఉపాధి పనుల్లో పాల్గొనే కూలీలకు ఫేస్ యాప్‌ను రద్దు చేసి, పాత పద్ధతిలోనే కొనసాగించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బి.వీరశేఖర్ డిమాండ్ చేశారు. బుధవారం మండల వ్యాప్తంగా వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సచివాలయాలు, ఎంపీడీఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఎంపీడీఓ జ్యోతికి వినతి పత్రం అందించారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బి.వీరశేఖర్ మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో పనులు కల్పించాలన్నారు. కరివేములలో వెంటనే ఉపాధి పనులు చేపట్టి, కూలీలకు ఇబ్బందికరంగా మారిన ఫేస్‌యాప్‌ను తొలగించాలన్నారు. వీబీజీరాంజీ పథకాన్ని రద్దు చేసి పాత ఉపాధి హామీ చట్టాన్నే అమలు చేయాలన్నారు. కూలీలకు గిట్టుబాటు వేతనం అందించాలన్నారు. లేనిపక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. నాయకులు బజారి, కె.పి.రాముడు, సుధాకర్, రవీంద్ర, నాగరాజు, రాముడు, బాలాజీ, చంద్రశేఖర్, తలారి హనుమయ్య, వెంకటేష్, రాజన్న, కోటకొండ సుంకన్న, సుభాన్, కౌలుట్లయ్య, రాజు, మహేంద్ర, నాగేంద్ర, దస్తగిరి, ఆయా గ్రామాల ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు మల్లాలి



**ఆళ్లగడ్డ, మే 20, ప్రభాతవార్తః** రైతులు రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి ప్రకృతి వ్యవసాయం వైపు మల్లాల్సిన అవసరం ఎంతైనా ఉందని జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేశ్వరు తెలిపారు. బుధవారం ఆళ్లగడ్డ మండల పరిధిలోని ఆర్ కృష్ణాపురం రైతు సేవా కేంద్రంలో ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా ప్రకృతి వ్యవసాయ అధికారి వై శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం ద్వారా భూమి ఆరోగ్యం కాపాడడంతో పాటు రైతులకు ఖర్చులు తగ్గుతాయని తెలిపారు. అనంతరం ఆళ్లగడ్డ వ్యవసాయ అధికారి కిశోర్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ పద్ధతులు వాటి ప్రయోజనాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది స్థానిక రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ ఆర్జీల పరిష్కారానికి చర్యలు వేగవంతం చేయాలి

- ఆర్డీవో విశ్వనాథ్



**ఆళ్లగడ్డ, మే 20, ప్రభాతవార్తః** ఆళ్లగడ్డ నియోజకవర ్గంలో గత వారం నిర్వహించిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన ఆర్జీలను పరిష్కరించేందుకు వేగ వంతంగా చర్యలు తీసుకోవాలని నంద్యాల ఆర్డీవో విశ్వనాథ్ తెలిపారు. బుధవారం ఆళ్లగడ్డ రెవిన్యూ కార్యాయలంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. పెండింగ్ లో ఉన్న ఆర్జీలను ఆలస్యంచేయకుండా తక్షణమే పరిష్కరించాలని సూచించారు. తహశీల్దార్‌లు సంబంధిత సిబ్బంది సమన్వయంతో పనిచేసి ప్రజలకు ఇబ్బంది కలుగకుండా అదేశాలు జారీచేయా లన్నారు. ఈకార్యక్రమంలో తహశీల్దార్ జ్యోతిరత్నకుమారి, సర్వేర్లు, వీఆర్వోలు పాల్గొన్నారు.

## వీఆర్వోపై దాడి చేసి.. కిడ్నాప్ చేసిన.. టీడీపీ నాయకుడిపై చర్యలు తీసుకోవాలి..!



**ఆదోనిటౌన్, మే 20, ప్రభాతవార్త;** ప్రభుత్వ ఉద్యోగి అయిన వీఆర్వో బి.టి.సురేష్‌ను టీడీపీ నాయకుడు, ప్రముఖ వ్యాపారవేత్త అయిన కుబేర్‌నాథ్ కిడ్నాప్ చేసి దాడి చేయడం దారుణమని వాల్మీకి సంఘం నాయకులు బి.దేవా, తిమ్మప్ప, నాగరాజు, బంకముని దస్తగిరినాయుడు, మల్లి, రవి, సి.హెచ్.నాగరాజు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వీఆర్వోను కిడ్నాప్ చేసి కుబేర్‌నాథ్ తన ఫ్యాక్టరీలో బంధించి అన్నపానీయాలు పెట్టకుండా చెప్పుతో కొడుతూ పిడుగుద్దులు గుద్దుతూ హింసించాడన్నారు. ఒక ప్రభుత్వ ఉద్యోగిని అకారణంగా దాడి చేయడం తగదన్నారు. వెంటనే కుబేర్‌నాథ్‌పై చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. లేనిపక్షంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కారక్రమంలో నాయకులు భవాని, సీసీఐ వెంకటేశులు, రాఘవేంద్ర, రంగ, పక్కీరప్ప, నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## వెల్దుర్తి లో మూతపడ్డ మెడికల్ షాపులు

**వెల్దుర్తి, మే 20, ప్రభాతవార్త :** ఆల్ ఇండియా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్, రాష్ట్ర కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్, కర్నూలు అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లాలోని అన్ని మెడికల్ షాపులు బుధవారం బంద్ పాటించి మూసివేశారు. ఈ బంద్ లో భాగంగా వెల్దుర్తి పట్టణంలోని అన్ని మెడికల్ షాపులను మూసివేశారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి మండల మెడికల్ షాపుల అసోసియేషన్ నాయకులు శైలేష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## దళిత ద్రోహి.. జగన్మోహన్ రెడ్డి..

: ఎమ్మెల్యే కోట్ల



**డోన్, మే 20, ప్రభాతవార్త :** దళిత ద్రోహి మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి అన్నారు బుధవారం మండలంలోని కామ గాని గుంట్ల గ్రామంలో ఎస్సీ కాలనీలో బోడెన్న గారి బాలు వంశి గౌడ్ ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే కోట్ల జై సూర్య ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ పిలుపుతో నియోజవర్గంలో ప్రతి గ్రామంలో పర్యటించి జగన్మోహన్ రెడ్డి దళిత ద్రోహిని చూపించడానికి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు వైసిపి ప్రభుత్వ హాయంలో 220 దళిత హత్యలు 637 దళిత మహిళలు పై అత్యాచారాలు 56,981 మంది దళితులపై దాడులు జరిగాయని అందులో 11 వేల ఎకరాలు దళిత భూములను లాక్కున్నారని తెలిపారు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు అహర్నిశలు కృషి చేస్తూ రాష్ట్రాన్ని అటు అభివృద్ధిలోనూ ఇటు సంక్షేమంలోనూ ముందుకు తీసుకెళుతుంటే జగన్మోహన్ రెడ్డి ఓర్వలేకపోతున్నారని విమర్శించారు కరోనా టైం లో మాస్క్ అడిగిన పాపానికి దళితుడైన డాక్టర్ సుధాకర్ను రాజకీయ ముద్ర వేసి మనోవేదన గురి అయ్యి మరణించేలా చేశారని విమర్శించారు అదేవిధంగా డ్రైవర్ సుబ్రహ్మణ్యం ను వైసిపి ఎమ్మెల్సీ అనంత బాబు సహకారంతో హత్య చేసి డోర్ డెలివరీ చేసిన కూడా జగన్ రెడ్డి ఆయనపై ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు ఇవన్నీ చేసినందుకే వైసీపీకి కేవలం 11 సీట్లకే పరిమితం చేశారని ఆయన హేళన చేశారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

04 page 21_04 page 21.qxd 20-05-2026 PM 11:07 Page 1



# భూ..సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా ప్రభుత్వం చర్యలు: కలెక్టర్

**: రూ.10 కోట్లతో సున్నిపెంటలో రోడ్లు, తాగునీటి అభివృద్ధి పనులు ప్రారంభం.**



**శ్రీశైలం ప్రాజెక్టు మే 20,ప్రభాతవార్త :** శ్రీశైలం డ్యామ్ పరిసర ప్రాంతాల అభివృద్ధి, భూముల వినియోగం, ప్రభుత్వ ప్రణాళికలు మరియు ప్రజల సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం కట్టుబడి ఉందని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి వెల్లడించారు. మంగళవారం సున్నిపెంటలో రూ.10 కోట్ల నిధులతో నిర్మించిన సీసీ రోడ్లను శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి తో కలిసి కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సుండి పెంట బస్టాండ్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ఆస్తులన్నీ ప్రజలకే చెందుతాయని, ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. రోడ్లు, పాఠశాలలు, డ్రైనేజీలు, ఆసుపత్రులు వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. సున్నిపెంట ప్రాంతంలో మరిన్ని డ్రైనేజీలు, అంతర్గత రహదారుల అవసరం ఉన్నట్లు గుర్తించామని, ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి ఆధ్వర్యంలో ఇప్పటికే అంచనాలు సిద్ధం చేసి, త్వరలోనే పరిపాలనా మంజూరులు పొందేలా చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ వెల్లడించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జలహారతీ కార్యక్రమం సందర్భంగా శ్రీశైలం డ్యామ్ ప్రాంతాన్ని సందర్శించినప్పుడు, స్థానిక ఎమ్మెల్యే ప్రాంత అభివృద్ధి అవసరాలు, రహదారుల పరిస్థితిని వివరించారని చెప్పారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు జిల్లా యంత్రాంగం తక్షణ చర్యలు ప్రారంభించినట్లు కలెక్టర్ తెలిపారు. శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి మాట్లాడుతూ, సున్నిపెంట గ్రామ ప్రజలకు ప్రభుత్వం అండగా ఉంటుందని, ప్రజలు ఎటువంటి ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదన్నారు. హైకోర్టు ఆదేశాల మేరకు అధికారులు అందజేస్తున్న నోటీసులను స్వీకరించి, ప్రభుత్వం గతంలో జారీ చేసిన ఇంటి పట్టాలు, సంబంధిత పత్రాలను సమాధానంగా సమర్పించాలని ప్రజలకు సూచించారు. ఎవరెన్ని కుట్రలు చేసినా సున్నిపెంట ప్రజలకు అన్యాయం జరగనివ్వబోమని, గ్రామ అభివృద్ధికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు ఆర్డీఓ వెంకట శివ, ఐటిడిఏ శ్రీశైలం ప్రాజెక్టు అధికారి పీవీఎస్ నాయుడు, పంచాయతీరాజ్ ఈఈ నాగరాజు తదితర అధికారులు పాల్గొన్నారు.

# వడగాలులతో జాగ్రత్త కలెక్టర్ డా.సిరి

**: రాబోయే ఏడు రోజులు తక్షణ సన్నద్ధత.. ఉపశమన చర్యలు తీసుకోవాలి**
**: వీధి జంతువులు, పక్షుల కోసం నీటి గిన్నెలు ఏర్పాటు చేయాలి**



**కర్నూలు, మే 20, ప్రభాతవార్త :** వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో రాబోయే ఏడు రోజుల పాటు తక్షణ సన్నద్ధత, ఉపశమన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి మున్సిపల్ కమిషనర్లు, అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో వేడి వాతావరణం కారణంగా అనారోగ్యం, మరణాల నివారణ, ప్రజల రక్షణ మరియు అత్యవసర సేవల కొనసాగింపుపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. వడగాలుల సమయంలో ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చేయకూడని పనులపై ఎలక్ట్రానిక్ బోర్డులు, ప్రజా ప్రకటనల ద్వారా హెచ్చరికలు మరియు భద్రతా సందేశాలను విస్తృతంగా ప్రదర్శించాలని తెలిపారు. బస్ స్టాండ్‌లు, మార్కెట్లు, కూడళ్లు, కార్మిక అడ్డాలు, ఆసుపత్రులు, పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, ఆశ్రయ కేంద్రాలు మరియు ఇతర రద్దీ ప్రాంతాల్లో తగినంత త్రాగునీటి సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. అవసరమైన చోట చలివేంద్రాలు, తాత్కాలిక నీటి కియోస్కులు, ట్యాంకర్లను ఏర్పాటు చేయాలని, నీటి కొరత ఎక్కువగా ఉండే నివాస ప్రాంతాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో సమర్థవంతమైన స్పందన కోసం మున్సిపల్ కమిషనర్లు, జిల్లా పరిపాలన, వైద్య ఆరోగ్య, పోలీస్, రెవెన్యూ, విద్య, అగ్నిమాపక శాఖలు, స్వచ్ఛంద సంస్థలు మరియు ఇతర సంబంధిత శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. పట్టణ స్థానిక సంస్థల స్థాయిలో, వార్డు స్థాయిలో నోడల్ అధికారులను నియమించాలని, రోజువారీ పర్యవేక్షణ కోసం వార్డు కార్యదర్శులు, పారిశుధ్య కార్యదర్శులు, ఇంజనీరింగ్ సిబ్బంది, పట్టణ ప్రణాళిక సిబ్బంది, వార్డు వాలంటీర్లు మరియు క్షేత్రస్థాయి కార్యకర్తలకు స్పష్టమైన బాధ్యతలు అప్పగించాలని పేర్కొన్నారు. వీధి జంతువులు, పక్షుల కోసం పార్కులు, మార్కెట్లు మరియు బహిరంగ ప్రదేశాల్లో నీటి గిన్నెలు, మట్టి కుండలను ఏర్పాటు చేసి వాటిని పరిశుభ్రంగా ఉంచుతూ క్రమం తప్పకుండా నీటితో నింపేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రాబోయే ఏడు రోజుల పాటు మున్సిపల్ కమిషనర్లు, అధికారులు ప్రతిరోజూ సన్నద్ధత చర్యలను వ్యక్తిగతంగా పర్యవేక్షించాలని, క్షేత్రస్థాయిలో అమలులో ఎలాంటి అలసత్వం ఉండకూడదని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.

## నియోజకవర్గంలో అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయండి



**డోన్ మే 20 ప్రభాతవార్త**

నియోజకవర్గంలో ఉన్న వివిధ శాఖల అభివృద్ధి కార్యక్రమాలు పెండింగ్లో ఉంటే వాటిని వెంటనే పూర్తి చేయాలని శాఖల అధికారులకు ఆదేశించారు గురువారం డోన్ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు నియోజకవర్గంలో ఉన్నటువంటి అన్ని శాఖల అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు సందర్భంగా ఎమ్మెల్యే కోట్ల జై సూర్య ప్రకాష్ రెడ్డి అధికారులతో మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు ప్రజా సమస్యలపై అధికారులు బాధ్యతాయుతంగా వివరించాలన్నారు ముఖ్యంగా రైతులు గ్రామీణ ప్రజలు మరియు పట్టణ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పనులు వేగవంతంగా పూర్తి చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు ఈ కార్యక్రమంలో ఆర్డీవో నరసింహులు డి.ఎస్.పి పి శ్రీనివాసులు తాసిల్దార్లు మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ గౌడ్ సిఐలు ఇంతియాజ్ భాష రాకేష్ ఆర్డబ్ల్యూఎస్ డి ఈ రమేష్ కుమార్ రెడ్డి పంచాయతీరాజ్ డి ఈ గంగాధర్ ఏ ఈ నారాయణ ఎంపీడీవో వెంకటేశ్వర్ రెడ్డి ప్యాపిలీ బేతంచెర్ల ఎంపీడీవోలు వివిధ శాఖల అధికారులు నియోజకవర్గం ఉన్నటువంటి అధికారులందరూ పాల్గొన్నారు

## బైరెడ్డి సిద్దార్థ రెడ్డిపై క్రిమినల్ పరువునష్టం దావా..

**కర్నూల్ హాస్పిటల్, మే 20, ప్రభాతవార్త :** కర్నూలులో రాజకీయ వాతావరణం మరింత వేడెక్కింది. మంత్రి టీజీ భరత్ గుప్తా బైరెడ్డి సిద్ధార్థ రెడ్డిపై క్రిమినల్ పరువునష్టం దావా కేసు దాఖలు చేశారు. ఇటీవల కలెక్టరేట్ ఎదుట నిర్వహించిన కార్యక్రమంలో బైరెడ్డి చేసిన వ్యాఖ్యలు పూర్తిగా అసత్యం, నిరాధారమని మంత్రి తీవ్రంగా ఖండించారు. తనపై మాత్రమే కాకుండా తన కుటుంబ సభ్యులపై కూడా అవమానకరమైన, రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారని మంత్రి ఫిర్యాదులో పేర్కొన్నారు. ప్రజల్లో తన ప్రతిష్టను దెబ్బతీసే ఉద్దేశంతోనే ఈ ఆరోపణలు చేశారని ఆయన ఆరోపించారు. రాజకీయ లాభం కోసం వ్యక్తిగత స్థాయికి దిగజారి మాట్లాడటం బాధాకరమన్నారు. ఇప్పటికే క్రిమినల్ పరువునష్టం దావా దాఖలు చేసిన మంత్రి టీజీ భరత్ గుప్తా, త్వరలోనే సివిల్ పరువునష్టం దావా కూడా వేయనున్నట్లు తెలిపారు. ప్రజలను తప్పుదోవ పట్టించేలా మాట్లాడేవారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## కేసులు పెట్టినా.. జైళ్లకు పంపినా.. ప్రజల కోసం పోరాటం చేస్తాం

**కర్నూలు అర్బన్ మే 20 ప్రభాతవార్త :**




వైఎస్ఆర్సీపీ యువజన విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బైరెడ్డి సిద్ధార్థ్ రెడ్డి పై అక్రమ కేసు పెట్టడంపై మండిపడిన ఎస్వీ మోహన్ రెడ్డి ఈ సందర్భంగా మీడియా సమావేశంలో మాట్లాడుతూ మంత్రి టిజి భరత్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డిపై ఫిర్యాదు చేసిన గంట లోపే అతని పై కేసు నమోదు చేసి కోర్టుకు పంపించి సూపర్ పోలీసు అనిపిచ్చుకున్నారనీ, ఎద్దేవా చేశారు. ఒక దళిత యువకుడు తన ఆత్మహత్య కు ఐటిడిపి జిల్లా అధ్యక్షుడు గట్టు తిలక్ కారణం అంటూ సూసైడ్ నోట్ వ్రాసి చనిపోతే అతని పై చర్యలు తీసుకోవాలని పోలీసులకు యువకుడు తల్లిదండ్రులు కంప్లైంట్ చేస్తే ఇంతవరకు ఎఫ్ ఐ ఆర్ కూడా నమోదు చెయ్యలేదు. మరి మంత్రి కి సామాన్య ప్రజలకు ఇంతా తేడా ఉందనేది ప్రజల్లో అభిప్రాయం ఏర్పడుతుందనీ తెలిపారు. బైరెడి సిద్ధార్థ రెడ్డి మీద, ఎస్వీ మోహన్ రెడ్డి ల మీద కేసులు పెడితే బయపడుతారనేది అవివేకంకేసులు పెట్టిన, జైల్లకు పంపించిన సామాన్య ప్రజల కోసం పోరాటం చేస్తామని హెచ్చరించారు.

## హత్యకేసులో ముద్దాయి అరెస్టు

**– రిమాండ్‌కు తరలింపు**

**ఆళ్లగడ్డ, మే 20, ప్రభాతవార్త:**



ఆళ్లగడ్డ మండల పరిధిలోని అహోబిలం గ్రామంలో ఇటీవల జరిగిన హత్యకేసులో ప్రధాన ముద్దాయి శివను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు ఆళ్లగడ్డ డిఎస్పీ ఎ శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం డీఎస్పీ కార్యాలయంలో ముద్దాయిని కనబరిచిన అనంతరం ఆయన మాట్లాడుతూ అహోబిలం గ్రామానికి చెందిన కొమెర శివ అలియాస్ వల్లెపు శివ (27) అలాగే నారాయణపురంకు చెందిన ఎరుకలి శంకర్ ఇద్దరు ఒకేషెడ్డులో మద్యం సేవించే అలవాటు కలిగిన వారు ఈనెల 14న రాత్రి మద్యం సేవిస్తున్న సమయంలో చికెన్ వండడంపై ఇద్దరి మధ్య వాగ్వివాదం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో శంకర్ అవమానకరంగా దూషించడంతో మనస్తాపానికి గురైన శివ మద్యం మత్తులో నిద్రలో ఉన్న శంకర్‌పై రోకలి బండతో తలపై దాడిచేశారని ఈదాడిలో శంకర్ అక్కడికక్కడే మృతి చెందాడన్నారు. ఈఘటనపై ఆళ్లగడ్డ రూరల్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదుచేసి దర్యాప్తు చేశారన్నారు. బుధవారం ఉదయం పడకండ్ల సమీపంలో దుర్గమాత ఆలయం వద్ద ముద్దాయి వద్దె శివను పోలీసులు అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో సిఐ రమణ, ఎస్ఐ వరప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణకు బాధ్యతగా చర్యలు తీసుకోవాలి: ఎస్పీ

**- కోసిగి పోలీసు స్టేషన్‌ను అకస్మీకంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్..**
**- రికార్డులు పరిశీలిన..శాంతి భద్రతలపై సమీక్ష..**




**కోసిగి, మే 20, ప్రభాతవార్త :** సమాజంలో నేరాలు జరగకుండా నియంత్రించేందుకు ప్రతి పోలీసు బాధ్యతగా చర్యలు తీసుకుని నియంత్రించాలని జిల్లా ఎస్పీవిక్రాంత్ పాటీల్ సూచించారు..బుధవారం ఎస్పీ విక్రాంత్‌పాటీల్ కోసిగి పోలీసు స్టేషన్‌ను అకస్మికంగా తనిఖీ చేసారు.. ముందుగాస్టేషన్ పరిదిలో జరిగిన వివిధ నేరాలను సమీక్షించి రికార్డులను పరిశీలించారు..సిఐ మంజునాథ్ ఆధ్వర్యంలో పోలీసు స్టేషన్‌ను పరిశీలించి సిబ్బంది పనితీరును ప్రత్యేకంగా అడిగి తెలుసుకునా న్రు.. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు అదికారులు ఎక్కువగా విజిబుల్ పోలీసింగ్ నిర్వహించాలని, సమర్థవంతమైన నేర నియంత్రణ, నివారణకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.. ముఖ్యంగా బాధితులు పోలీసు స్టేషన్‌ను ఆశ్రయించినప్పుడు వారి సమస్యలను శ్రద్దగా విని స్టేషన్ పరిధిలో పరిష్కారం అయ్యే వాటికి పరిష్కారం చూపాలన్నారు.. ఇక సైబర్ నేరాలపై మహిళా చట్టాలపై ప్రజలకు, మహిళలకు, నూతనంగా ప్రభుత్వం అమలు చేసిన నూతన చట్టాలను వివరించి వాటిపై అవగాహన కల్పించాలనా న్రు..రాత్రిళ్ల పూర్తిగా గస్తీ నిర్వహించి ఎక్కడ కూడా దొంగతనం జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు..అనంతరం ఎస్ఐ రమేష్‌రెడ్డి ఆధ్వర్యంలో స్టేషన్‌లో పెండింగ్ కేసులు, వాటి స్థితిగతులు, నిందితుల అరెస్టులు స్టేషన్‌లోని కేసుల దర్యాప్తులు, వాటి పురోగతిపై కేసుల ఫైళ్లను క్షుణ్ణంగా పరిశీలించారు..అలాగే ముఖ్యమైన కేసులు, పాత గ్రేవ్ కేసులను సమీక్షించి స్టేషన్‌ను ప్రత్యేకంగా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసారు..ముఖ్యంగా సమస్యలపై ఫిర్యాదు చేసేందుకు బాధితులు స్టేషన్‌కు స్వచ్ఛందగా వచ్చి ఫిర్యాదు చేసేలా పోలీసుల పనితీరు ఉండాలన్నారు.. ప్రజలకు మరింత మెరుగైన పోలీసు సేవలను అందించేందుకు పలు ముఖ్యమైన సూచనలను, ఆదేశాలను జారీ చేసారు..ఇక స్టేషన్ పరిధిలో శాంతి, భద్రతల పరిరక్షణతో పాటు ప్రజలకు సత్వరమే త్వరితగతిన సేవలు అందించే విషయంలో అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు..ఎస్పీతో పాటు కోసిగి ఎస్ఐ రమేష్‌రెడ్డి, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

## కంపమల్లలో టెక్షన్ టెక్షన్ వెనుతిరిగిన యంత్రాలు



**కోవెలకుంట్ల, మే 20,ప్రభాతవార్త :** కంపమల్లో కుంట కట్టను తోలగించి గుంతలుత్రవ్వాలని ఉపక్రమించగా కాలనీ వాసులు తిరగబడటముతో అక్కడ టెక్షన్ టెక్షన్‌నెలకొంది, వివరాలలోకి వెళ్లితే కోవెలకుంట్ల మండలంలోని కంపమల్ల గ్రామంలో పెద్ద ఊరకుంట పేరున 8.80 ఎకరాలు విస్తీర్ణమంలో కుంటను పూర్వికులు ఏర్పాటు చేశారు. అయితే గత 20 సంవత్సరాల క్రితము కుంటరను అనుకుని ఇళ్ల స్థలాలు పంపినీ చేశారు దీనితో అక్కడ బిసిలు గృహాలు నిర్మంచుకున్నారు. అయితే 2014,2019 మద్యలో తెలుగు దేశం ప్రభుత్వంహయంలో కుంట నిండి బిసికాలనీ మొత్తంనీట మునుగుతుందని వారి రక్షణకు కుంటనుత్రవ్వి కట్టలు ఏర్పాటు చేశారు దీనితో కాలనీ వాసులకు వరద ముప్పు తగ్గింది. అయితే ఈదే తెలుగు దేశం ప్రభుత్వం హయాంలో నేడు కట్టను త్రవ్వాలని యంత్రాలను తీసకుని రావడముతో కాలనీ వాసలు తిరగబడ్డారు. దీనితో కాలనీలో టెక్షన్ టెక్షన్ వాతావరణము నెలకొంది. ఇక్కడ గుంతలు త్రవ్వితే 70 కుటుంబాలు నిరాశ్రయులు అవుతారని కేవలము అదిపత్య పోరుతో ఇక్కడ అలా చేయడము సమంజసము కాదని కాలనీ వాసులు తిరగబడ్డారు. దీనితో యస్ఐ మల్లికార్జునరెడ్డి రంగ ప్రవేషము చేసి కూడా టెక్షన్‌వాతావరణము తగ్గక పోవడముతో చేసేది లేక జేసిపి.ట్రాక్టర్లు వెనుతిరగాయి

## డ్రైనేజీ, రోడ్ల సమస్యలను త్వరగా పరిష్కరించాలి .. ఎమ్మెల్యే ఆదేశం

**ఎమ్మిగనూరు టౌన్,మే 20,ప్రభాతవార్త:** ఎమ్మిగనూరు పట్టణంలోని 8వ వార్డులో నెలకొన్న డ్రైనేజీ మరియు రోడ్ల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఎమ్మెల్యే డా. బి.వి. జయ నాగేశ్వర రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం వార్డులో పర్యటించిన ఆయన స్థానిక ప్రజల సమస్యలను తెలుసుకుని సంబంధిత అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జయనాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజలకు మౌలిక వసతులు అందించడం ప్రభుత్వ ప్రాధాన్యత అని తెలిపారు. డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడం వల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రోడ్లు దెబ్బతినడం వల్ల రాకపోకలకు ఆటంకం కలుగుతోందన్నారు. సమస్య



లను గుర్తించి వెంటనే పరిష్కార చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. అనంతరం ప్రధాన్ మంత్రి ఆవాస్ యోజన (అర్బన్) – పీఎంఏవై పథకం కింద మంజూరైన గృహ రుణాలకు సంబంధించిన ధృవపత్రాలను 19 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే అందజేశారు. లబ్ధిదారులతో మాట్లాడి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అంతకుముందు ఎంబీ చర్చిని సందర్శించిన ఎమ్మెల్యే ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అలాగే వైసీపీ ప్రభుత్వ హయాంలో అన్యాయానికి గురైన మృతి చెందిన వీధి సుబ్రహ్మణ్యం మరియు డాక్టర్ సుధాకర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి, కొవ్వొత్తులు వెలిగించి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కుర్ని కార్పొరేషన్ చైర్మన్, మాల కార్పొరేషన్ డైరెక్టర్, టీడీపీ పట్టణ అధ్యక్షులు, కమిటీ సభ్యులు, క్లస్టర్ కన్వీనర్లు, వార్డు నాయకులు, ఎస్సీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బనవాసి వీర్య కేంద్రంలో బ్రూసెల్లోసిస్ కలకలం

**: ప్రజారోగ్య అత్యవసరంగా పరిగణించి చర్యలు తీసుకోవాలి: బుట్టా రేణు**

**ఎమ్మిగనూరు టౌన్,మే 20,ప్రభాతవార్త :** ఎమ్మిగనూరు నియోజకవర్గంలోని బనవాసి ఫారంలో ఉన్న ఘనీకృత వీర్య కేంద్రంలో బ్రూసెల్లోసిస్ వైరస్ వెలుగుచూడడం తీవ్ర ఆందోళన కలిగించే అంశమని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు పార్లమెంట్ సమన్వ యకర్త, మాజీ ఎంపీ బుట్టా రేణుక పేర్కొన్నారు. ఈ వ్యవహారాన్ని ప్రభుత్వం అత్యవసర ప్రజారోగ్య సమస్యగా పరిగణించి తక్షణ చర్యలు చేపట్టాలని ఆమె డిమాండ్ చేశారు. బనవాసి వీర్య కేంద్రంలోని 8 పశువులకు బ్రూసెల్లోసిస్ వైరస్ నిర్ధారణ కావడం ప్రమాదకర పరిణామమని పేర్కొన్న ఆమె, ఆ పశువులను పూర్తిస్థాయి ప్రత్యేక పర్యవేక్షణలో ఉంచి ఇతర ప్రాంతాలకు తరలింపును పూర్తిగా నిలిపివేయా లని కోరారు. వైరస్ వ్యాప్తిని అరికట్టేందుకు కఠినమైన బయో సెక్యూరిటీ చర్యలు, శానిటేషన్ ప్రమాణాలు అమలు చేయాలని అధికారులకు సూచించారు. ఈ పశువులను సంరక్షించిన ఇద్దరు సిబ్బందికీ వైరస్ సోకిన నేపథ్యంలో వారి ఆరోగ్య భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని బుట్టా రేణుక అన్నారు. వారిని ప్రభుత్వ పర్యవేక్షణలో క్వారంటైన్‌లో ఉంచి సమగ్ర వైద్య చికిత్స అందించాలని, పూర్తిగా కోలుకున్న తర్వాత మాత్రమే సాధారణ జీవితంలోకి అనుమతించాలని పేర్కొన్నారు. అలాగే సిబ్బంది కుటుంబ సభ్యులకు కూడా వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైతే తాత్కాలిక పర్యవేక్షణలో ఉంచాలని సూచించారు. వైరస్ వ్యాప్తి విషయంలో ప్రభుత్వం అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని కోరారు. బ్రూసెల్లోసిస్ నియంత్రణలో నిర్లక్ష్యం జరిగితే ప్రజారోగ్య వ్యవస్థపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని, ఎమ్మిగనూరు ప్రాంత ప్రజల్లో ఇప్పటికే ఆందోళన నెలకొన్నదని బుట్టా రేణుక పేర్కొన్నారు. ప్రజల ప్రాణ రక్షణ ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం, వైద్య ఆరోగ్య శాఖ, పశుసంవర్ధక శాఖలు సమన్వయంతో యుద్ధ ప్రాతిపదికన వైరస్ నియంత్రణ చర్యలు చేపట్టాలని ఆమె విజ్ఞప్తి చేశారు.



## జగన్ హాయాంలో దళితులపై జరిగిన ఘోరాలు మరువలేనివి : ఎమ్మెల్యే

**నందికొట్కూరు,మే 20,ప్రభాతవార్త:** వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి అయిదు ఏళ్ళ పాలనలో రాష్ట్రంలో దళితులపై జరిగిన దాడులు, ఘోరాలు ఎన్నటికి మరువలేని నియోజకవర్గం శాసనసభ్యులు గిత్తా జయసూర్య అన్నారు. బుధవారం అల్లూరులో జరిగిన విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతు వై.యస్.బిడ్డని ఒక్క అవకాశం ఇవ్వండని వై.యస్.విజయమ్మ కోరడంతో నవరత్నాలు పథకం పేరుతో అధికారంలోకి వచ్చిన జగన్ వాటిని నవరంధ్రాలుగా చేశాడని, 2019 నుండి 2024 వరకు రాష్ట్రంలో కరోనా సమయంలో మాస్కులు అడిగిన నేరానికి డాక్టర్.సుధాకర్‌ను పిచ్చివాడని ముద్రవేసి, నడిరోడ్డుపై గుండు కొట్టి అవమానపరిచి ఆత్మహత్యకు పాల్పడెలా చేశారని, అలాగే మాజీ ఎమ్మెల్సీ డ్రైవర్ సుబ్రమణ్యం మృతిని ఆత్మహత్యగా చిత్రీకరించేందుకు ప్రయత్నించి అడ్డంగా దొరికి పోయారన్నారు. నిరంతరం దళితులపై దాడులు, ఘోరాలతో వేధించారని ఆయన తెలిపారు. తెలుగుదేశం పాలనలో బడుగుబలహీన వర్గాలకు



పెద్దపీత వేసి ఉన్నత స్థానం కల్పించిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకే దక్కుతుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అనేక సంక్షేమ పథకాలు చేపట్టిందని, నందికొట్కూరు పట్టణంలో రోడ్డు వెడెల్పు సంధర్భంగా నిలిచిపోయిన డివైడర్లు, లైట్లు ఒక వారంలో పనులు చేపట్టి పూర్తి చేస్తామని, ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఇప్పటి వరకు నియోజకవర్గంలో పార్టీలకు అతీతంగా ఆపదను గుర్తించి రూ. 5 కోట్లు వరకు లబ్దిదారులకు చెక్కులు ఇవ్వడం జరిగిందన్నారు. త్రాగునీరు, సాగునీరుకు పెద్ద పీఠవేసి ఎత్తిపోతల పథకాలు చేపట్టడం జరిగిందని, అన్ని వర్గాల ప్రజలకు కూటమి ప్రభుత్వంలో న్యాయం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ వీరం ప్రసాద్‌రెడ్డి, పలుచాని మహేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సేంద్రియ వ్యవసాయ పొలాల పరిశీలన

**కర్నూలు అర్బన్ మే 20 ప్రభాతవార్త :**



కల్లూరు మండలంలోని చిన్నటేకూరు గ్రామంలో పిఎండిఎస్ సేంద్రియ వ్యవసాయ పద్ధతిలో సాగు చేసిన పొలాలను పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి, జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి పరిశీలించారు. ఈ సందర్భంగా పిఎండిఎస్ విధానంలో సాగు చేసే పద్ధతులు, వాటి వల్ల రైతులకు కలిగే ప్రయోజనాలను అధికారులు వివరించారు. రైతులు ఒకే పంటపై ఆధారపడకుండా పలు రకాల పంటలు, అంతర పంటలు, మిశ్రమ పంటలు సాగు చేయాలని సూచించారు. మార్కెట్ ఆధారిత పంటలతో పాటు పండ్లు, పూల తోటల సాగుపై దృష్టి పెట్టాలని తెలిపారు. అలాగే ఏపీఎంఐపి పథకం ద్వారా స్ప్రింక్లర్‌లకు 50 శాతం, డ్రిప్ ఇరిగేషన్‌కు 90 శాతం సబ్సిడీ అందుబాటులో ఉందని, రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన శాఖ అధికారి రాధాకృష్ణారెడ్డి, డీపీఎం మాధురి, మండల వ్యవసాయ అధికారి విష్ణువర్ధన్ రెడ్డి, కల్లూరు మండల తహసిల్దార్ ఆంజనేయులు మరియు రైతులు పాల్గొన్నారు.

## కర్ణాటక మద్యం తరలిస్తున్న.. మహిళ అరెస్ట్



**కర్నూలు సీటీ, మే 20, ప్రభాతవార్త :** మాధవరం చెక్‌పోస్టు వద్ద బుధవారం వాహనాల తనిఖీ చేపడుతుండగా అక్రమంగా కర్ణాటక మద్యాన్ని (ఒరిజినల్ ఛాయిస్ విస్కీ 90 ఎంఎల్) తరలిస్తూ ఆదోని పట్టణం హనుమాన్‌నగర్‌కు చెందిన బోయ సుబ్బమ్మ అనే మహిళ పట్టుబడిందని సీఐ ప్రసాద్‌రావు తెలిపారు. సదరు మహిళ గిల్సుగురు నుంచి మాధవరం చెక్ పోస్టు వద్ద 196 కర్ణాటక మద్యం బాటిళ్లను తరలిస్తూ పట్టుబడిందన్నారు. వాటిని స్వాధీనం చేసుకుని, సదరు మహిళపై కేసు నమోదు చేసినట్లు చెప్పారు. ఎవరైనా అక్రమంగా కర్ణాటక మద్యాన్ని తరలించినా, అమ్మినా అలాంటి వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ దాడుల్లో హెచ్‌సీ మహమ్మద్, పీసీలు శ్రవణ్‌కుమార్ పాల్గొన్నారు.

## బక్రీద్‌ను ప్రశాంతంగా జరుపుకోవాలి



**ఆళ్లగడ్డ, మే 20, ప్రభాతవార్త:** బక్రీద్ పర్వదినాన్ని ప్రశాంతంగా జరుపుకోవాలని ఆళ్లగడ్డ డిఎస్పీ శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం ఆళ్లగడ్డ పట్టణ పోలీస్‌స్టేషన్‌లో పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 27న జరగనున్న బక్రీద్ పండుగను అన్నివర్గాల ప్రజలు పరస్పర గౌరవభావంతో సామరస్యపూర్వకంగా ప్రశాంతవాతావరణంలో జరుపుకోవాలన్నారు. పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతిఒక్కరు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. ఈకార్యక్రమంలో సిఐ నాగరాజరావు, ఎస్ఐ పీరయ్య, ముస్లీం పెద్దలు, విశ్వహిందూ పరిషత్, బజరంగ్‌దళ్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## బక్రీద్ సందర్భంగా మత పెద్దలతో సిఐ సమావేశం

**కొలిమిగుండ్ల, మే 20, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని స్థానిక పోలీస్‌స్టేషన్ అవరణలో బుధవారం సిఐ రమేష్‌బాబు ఆధ్వర్యంలో బక్రీద్ పండుగ సందర్భంగా శాంతిభద్రల పరిరక్షణ కొరకు మతపెద్దలు, గ్రామపెద్దలతో పీస్ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా సిఐ రమేష్‌బాబు మాట్లాడుతూ బక్రీద్ పండుగను ప్రతిఒక్కరు శాంతియుత వాతావరణంలో పరస్పర గౌరవభావంతో జరుపుకోవాలని సూచించారు. పండుగ సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్‌శాఖకు సహకరించాలని ఆయన తెలిపారు.

